# ప్రజాబలం

RNI No.TELTEL/2005/16755

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in








హైదరాబాద్ 14 జూలై 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:39


# రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి

## ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి

హైదరాబాద్ కు IIM ను తీసుకురావాలి... ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలి

మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం

మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలి

భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని RRR ను పూర్తి చేసుకోవాలి

మూసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలి

సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ గారితో చర్చించాం

ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి చీూజ ఇవ్వాల్సి ఉంది






డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు చీూజ ఇవ్వాల్సి ఉంది

NOC అంశం చర్చల దశలో ఉంది... ఈ విషయంలో కేంద్రం కూడా చొరవ చూపాలి

120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు

గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది

కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం

కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు

తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలి.

# దేవాదుల ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 13** కన్నాయిగూడెందేవాదుల ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, పంపింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి 38.16 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగిస్తామని, 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపి దేవాదుల ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు గోదావరి జలాలతో శాశ్వత భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

మిగతా 2లో

## పోలవరం, బనకచర్లపై పిటిషన్.. తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది.

ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.




ప్రజాబలం

14 జూలై 2026 మంగళవారం

# దేవాదుల ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.





# డిఫెన్స్ రంగంలోకి భారత్

వాస్తవానికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికా ఉంది. తర్వాత స్థానంలో చైనా ఉంది. రష్యా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఈ జాబితాలో ఇండియా వచ్చి చేరింది. ఆర్థికంగా బలోపేతమైన స్థానంలో ఉంది. ఇప్పుడు డిఫెన్స్ రంగంలో కూడా భారత్ సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఏకంగా చైనా కు దిమ్మ తిరిగే విధంగా షాకిచ్చింది.కొంతకాలం గా డిఫెన్స్ రంగంలో భారత్ అనేక రకాలుగా ప్రయోగాలు చేస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను రూపొందిస్తుంది. వివిధ దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నది. తన ఆయుధ శక్తిని ఇటీవల కాలంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ప్రదర్శించింది. పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాల మీద దాడులు చేసింది. ఖచ్చితమైన లక్ష్యాల మీద దాడులు చేసి భారత్ తన స్థాయిని నిరూపించుకుంది. అయితే ఇక్కడితోనే భారత్ ఆగిపోవడం లేదు. ఏకంగా ప్రపంచ ఆయుధ శక్తులుగా వెలుగొందుతున్న అమెరికా, రష్యా తర్వాత భారత్ స్థానాన్ని సంపాదించుకుంది.భారతస్థాయిని డబ్ల్యూడిఎంఎంఏ సంస్థ తన వార్షిక ర్యాంకింగ్ ల ద్వారా ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉండడం విశేషం. ఆధునికీకరణ.. లాజిస్టికల్ మద్దతు.. పరస్పరంగా చేసే దాడులు.. రక్షణ సామర్థ్యాలు వంటి ఆధారంగా ఈ రేటింగ్ ఇచ్చింది. ప్రత్యేకమైన మిషన్, ప్రత్యేకమైన బాంబర్ దళం, సిఏఎస్ శిక్షణ.. వంటి వాటిని డబ్ల్యూ డి ఎం ఎం ఏ పరిధిలోకి తీసుకుంది. ఇందులో అత్యధికంగా టీవీఆర్ స్కోర్ 242.9. దీనిని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సాధించింది. ఆ తర్వాత స్థానంలో రష్యా ఉంది. రష్యా తర్వాత భారత్ కొనసాగుతోంది.టీవీఆర్ రేటింగ్స్ ప్రకారం చూసుకుంటే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 242.9 పాయింట్లు తో మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో యునైటెడ్ స్టేట్స్ నేవీ విభాగం కొనసాగుతోంది. నేవీ విభాగానికి 142.4 టీవీఆర్ రేటింగ్ ఉంది. తర్వాత స్థానంలో 114.2రేటింగ్ తో రష్యన్ వైమానిక దళం కొనసాగుతోంది.. 112.6 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ కొనసాగుతోంది. 85.3 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ మెరైన్స్ కొనసాగుతోంది. భారత వైమానిక దళం 64.9 టివిఆర్ రేటింగ్ తో ఆరవ స్థానంలో కొనసాగుతోంది.. వాస్తవానికి దేశాల ప్రకారం చూసుకుంటే అమెరికా మొదటి స్థానంలో.. రష్యా రెండవ స్థానంలో.. ఇండియా మూడో స్థానంలో ఉంది. 63.8 టివిఆర్ రేటింగ్ తో చైనా నాలుగో స్థానంలో.. ర్యాంకు పరంగా ఏడవ స్థానంలో ఉంది. పరేషన్ సిందూర్ తర్వాత భారత్ సొంత రక్షణపై మరింత దృష్టిపెట్టింది. స్వదేశీ ఆయుధాల తయారీకి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో సరికొత్త ఆయుధాలను వేగంగా తయారు చేస్తోంది. ఇక ఇటీవలికాలంలో సముద్ర రక్షణపైనా మోదీ దృష్టి పెట్టారు. ఈమేరకు వివిధ దేశాలలో పర్యటిస్తూ.. సముద్ర రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు భారత నౌకాదళాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఐఎన్ఎస్ మహేంద్రగిరిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేశారు. ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఈ స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ భారతదేశ రక్షణ ఉత్పత్తి సామర్థ్యానికి మరో ముఖ్యమైన ఉదాహరణగా నిలిచింది. ఇది కేవలం ఒక నౌక కమిషనింగ్ మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం వైపు సాగుతున్న ప్రయాణంలో ఒక మైలురాయి.ఈ యుద్ధనౌక స్టెల్త్ టెక్నాలజీతో తయారైంది. దీని రూపకల్పనతో శత్రు రాడార్ల నుంచి సులభంగా గుర్తించడం కష్టం. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణులు, అధునాతన గగనతల రక్షణ వ్యవస్థలు, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ సామర్థ్యాలు దీనిలో భాగం. ఇవి బహుముఖ యుద్ధ పరిస్థితుల్లో నౌకను అత్యంత సమర్థవంతంగా మార్చుతాయి. ఆధునిక ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధమైన ఈ ఫ్రిగేట్ భారత నౌకాదళం మొత్తం సామర్థ్యాన్ని పెంచుతుంది. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఆరవ స్టెల్త్ ఫ్రిగేట్. ఈ ప్రాజెక్టు ద్వారా భారతదేశం విదేశీ సాంకేతిక సహాయం లేకుండా అధునాతన యుద్ధనౌకలను నిర్మించే సామర్థ్యాన్ని సాధించింది. స్వదేశీ నిర్మాణం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా, సాంకేతిక జ్ఞానం స్వంతం అవుతుంది. ఇది రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను పటిష్టం చేస్తుంది, భవిష్యత్తులో మరిన్ని నౌకల నిర్మాణానికి పునాది వేస్తుంది.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వానికి భారతదేశం ఒక ముఖ్యమైన భరోసాగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ వాణిజ్యంలో 90 శాతం కంటే ఎక్కువ సముద్ర మార్గాల ద్వారా జరుగుతుంది. అందువల్ల సముద్ర భద్రతను కాపాడడం ఆర్థిక వృద్ధికి, జాతీయ భద్రతకు అవసరం. భవిష్యత్ యుద్ధాల్లో కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సైనిక బలగాలకు రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. ఇది కేవలం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనడానికి మాత్రమే కాకుండా, రేపటి మారుతున్న యుద్ధ వ్యూహాలకు సిద్ధం కావడానికి కూడా ముఖ్యం.ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఆగమనం భారతదేశం సముద్ర రక్షణ వ్యూహాన్ని బలపరుస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్లు భారత్‌ను 'నెట్ సెక్యూరిటీ ప్రొవైడర్'గా మార్చడానికి సహాయపడతాయి. స్వదేశీ నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం మాత్రమే కాకుండా, విదేశీ ఆధారిత్వాన్ని తగ్గిస్తుంది. భవిష్యత్తులో సముద్ర యుద్ధాలు మరింత సాంకేతికంగా మారే అవకాశం ఉంది. సముద్ర భద్రతను కాపాడడం ద్వారా భారతదేశం తన ఆర్థిక ప్రయోజనాలను రక్షించుకోవడమే కాకుండా, ప్రాంతీయ శాంతిని కాపాడే బాధ్యతను కూడా నెరవేర్చగలుగుతుంది.కొంతకాలంగా డిఫెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ వింగ్ ను పూర్తిగా ఆధునికరిస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను.. యుద్ధ విమానాలను.. మిస్సైల్స్ ను తయారు చేస్తోంది. అందువల్లే ఇండియా మూడో స్థానంలో ఉంది.

మొదటి పేజీ తరువాయి

భూసేకరణను వేగవంతంగా పూర్తి చేసి, ప్రాజెక్టు పనుల్లో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించడంతో పాటు పెండింగ్ బిల్లులను ఇప్పటికే విడుదల చేశామని, సాగునీరు-- తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనే కార్యాచరణను కూడా అమలు చేస్తున్నామని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్కలి సోమవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్ట్ వద్దకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి.ఓ. లెనిన్ వస్సల్ టోప్పో, డి ఎఫ్ ఓ వికాస్ మినాలు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి తుపాకులగూడెం సమ్మక్క సారలమ్మ బ్యారేజీ గోదావరి నది నీటి ప్రవాహాన్ని నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించి, తుపాకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టల గంగారం జె చొక్కా రావు దేవాదుల ప్రాజెక్టు వాటర్ పాయింట్ ను, మోటార్ల పనితీరును, ఎత్తిపోతల సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో దేవాదుల ప్రాజెక్ట్ పెండింగ్ పనులు, భూ సేకరణ, ఎత్తిపోతల సామర్థ్యం, సాగు త్రాగునీరు, మోటార్ల పనితీరు పై పి పి టి ద్వారా ఇంజనీరింగ్ అధికారులు వివరించగా ఇట్టి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు, తాగునీటి అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం దూరదృష్టితో కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం తో కలిసి పలు మార్లు విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఎలా ఉండబోతోందో, దాని వల్ల వ్యవసాయం, తాగునీటి సరఫరా, జలవనరులపై కలిగే ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై లోతుగా చర్చించి ముందస్తు కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు.

గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవాలని, ఎక్కడెక్కడ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందో అక్కడ ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందుకోసం ఎంత వ్యయంతో కూడుకున్న , విద్యుత్ బిల్లులు ఎంత భారమైనా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెనుకాడబోమనే స్పష్టమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు.

గోదావరి జలాలను లిఫ్ట్ చేసి వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం, చెరువులను నింపడం, భూగర్భ జలాలను పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాలకు, పట్టణాలకు తాగునీటిని సమృద్ధిగా అందించడం లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

దేవాదుల ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే అత్యంత కీలక ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి రైతులకు నమ్మకమైన నీటి వనరును అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో తీసుకుంటున్న ఈ చర్యల వల్ల ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, రైతాంగ ప్రయోజనాలను పరిరక్షించడం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడడం, సాగునీటి వనరులను బలోపేతం చేయడం సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ఇస్తుందని, ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో వినియోగించి రైతులకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పంపింగ్ వ్యవస్థ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, భూసేకరణ, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, అధికారులతో కలిసి ప్రాజెక్టు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

దేవాదుల ప్రాజెక్టులో ఉన్న 10 పంపుల్లో 7 పంపులు పనిచేస్తున్నాయని, మరో ఒకటి రెండు రోజుల్లో అన్ని 10 పంపులను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ములుగు, వరంగల్ చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు.

ప్రాజెక్టు పరిధిలోని 22 రిజర్వాయర్లలో వివిధ దశల్లో నీటిని నింపుతున్నామని, ఒక్క రిజర్వాయర్ కూడా ఖాళీగా ఉండకుండా పూర్తి సామర్థ్యంతో నింపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రాజెక్టు పనులకు సంబంధించి రూ.194 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సమీక్షలో వివరించారని, ఆర్థిక శాఖ మంత్రి సహకారంతో ఆ రూ.194 కోట్ల నిధులను వెంటనే విడుదల చేస్తున్నట్లు సభాముఖంగా ప్రకటించారు.

ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. అవసరమైన నిధులు ఎంతైనా ప్రభుత్వం సమకూరుస్తుందని, భూసేకరణ కారణంగా ప్రాజెక్టు పనులు ఎక్కడా ఆగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

దేవాదుల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 38.16 టీఎంసీలు అని పేర్కొంటూ, ఆ సామర్థ్యానికి అనుగుణంగా నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టు రూపకల్పనలో ఉన్న మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు రెండింటికీ నీరు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

ప్రాజెక్టు అమలులో ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనాపరమైన అడ్డంకులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చీఫ్ ఇంజనీర్లకు సూచించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గోదావరి జలాలను అత్యధికంగా వినియోగించి తెలంగాణ చరిత్రలోనే అత్యధిక వ్యవసాయ విస్తీర్ణంలో పంటలు సాగు చేశామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వరి దిగుబడులు ప్రజా ప్రభుత్వ హయాంలోనే నమోదయ్యాయని చెప్పారు.

యాసంగి సీజన్‌లోనే 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి, వరి కొనుగోళ్ల రూపంలో సుమారు రూ.84 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేశామని, యాసంగి పంటకే రూ.19 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా సుమారు 6.14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఇందులో దాదాపు 92 శాతం ఆయకట్టు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండగా, మిగిలిన భాగం నల్లగొండ జిల్లాలో విస్తరించి ఉందన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టును సందర్శించి, ఏడాది వ్యవధిలో పూర్తిచేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారని తెలిపారు. ఆ లక్ష్య సాధన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు.

ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ, దేవాదుల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నందుకు ప్రజా ప్రభుత్వానికి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా

6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లలోని 10 మోటార్ల ద్వారా రోజుకు సుమారు 0.25 టీఎంసీల నీటిని ఎత్తిపోసే సామర్థ్యం ఉందన్నారు. దేవాదుల ప్రాజెక్టు సమర్థవంతంగా పనిచేయాలంటే నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, పంపుల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఈ మూడు వ్యవస్థలు సమిష్టిగా పనిచేస్తేనే పంపింగ్ వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగి రైతులకు సకాలంలో సాగునీరు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఇంజనీరింగ్ అధికారులు,

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్ పర్సన్కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టాం

ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశాం విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్కూల్ లోనే అందిస్తున్నాం విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాం కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంఖ్యను పెంచుతున్నాం .రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నాం

రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించాం .ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నాంఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలి

# సింగరేణి అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

## సింగరేణి యాజమాన్యానికి భట్టి విక్రమార్క ఆదేశాలు



సింగరేణి భవన్, జులై 13, 2026 సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (PRP) అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తాడిచర్ల–2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్పలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు.

ఈ విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ & ఫైనాన్స్) శ్రీ గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

అదేవిధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికార సంఘం నాయకుల కృతజ్ఞతలు

సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# గురుకుల విద్యాలయాలో మెరిట్ ప్రకారమే గురుకుల సీట్లు

**ఆఫీస్ కు రావద్దు, మధ్యవర్తులను నమ్మవద్దు**

**సీట్లు ఇప్పిస్తామని ఎవ్వరైనా ప్రలోభపెట్టితే ఫోన్ చేయండి**

**మధ్యవర్తులపై చర్యలు తీసుకుంటాం**

**తల్లిదండ్రులకు విజ్ఞప్తి బిసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి సైదులు**

హైద్రాబాద్ జులై 13: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల సంస్థలో సీట్లు మెరిట్ ప్రకారమే కేటాయిస్తున్నామని, సీటు రానివారు ఆఫీస్, స్కూల్ చుట్టూ తిరగవద్దని సంస్థ కార్యదర్శి బడుగు సైదులు విజ్ఞప్తి చేశారు. 2026– 27 విద్యా సంవత్సరానికి మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు జరుగుతున్నాయని, అర్హత గల వారికే సీట్లు కేటాయిస్తామని ఆయన వివరించారు. మెరిట్ ప్రకారం మొదటి విడత, రెండవ విడత సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. 5వ తరగతిలో ,6,7,8 లో తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్లు ఇంకా ఏమైనా ఖాళీలు ఉంటే ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి విద్యార్థుల మెరిట్ ఆధారంగా అర్హులైన వారికి సీటు కేటాయించబడుతుందన్నారు. ఇంటర్ కాలేజి లో ఎక్కడైనా సీట్లు ఖాళీ గా ఉంటే ఆ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సీటు రాని వారు ఆఫీస్ , స్కూల్ చుట్టూ తిరగవద్దని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు.




ఈ ఏడాది గురుకులాల్లో సీట్లకు పోటీ పెరిగిందని, సీటు రానివారు హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో కానీ, =జూ ఆఫీస్ లలో కానీ, స్కూలు చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దు అని ఆయన సూచించారు. సీటు కోసం ఎవ్వరి నుంచి దరఖాస్తులు స్వీకరించబడవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సంస్థ కార్యాలయానికి రావద్దని, అడ్మిషన్లకు దరఖాస్తులు తీసుకోబడవని, మధ్యవర్తులను నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సీట్లు ఇప్పిస్తామని చెప్పితే వారి మాట నమ్మవద్దని, అలా చెప్పిన వారి వివరాలు ఫోన్ : 040–23120496 ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు. సీట్లు ఇప్పిస్తామని తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేసేవారి పై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుంటామని సైదులు హెచ్చరించారు.

# విశ్వకర్మ ఐదు వృత్తులను ఒకే కులంగా గుర్తించే ప్రక్రియ ఆరంభం



**హైదరాబాద్ జులై 13;**కులాన్నే మాయం చేసే కుట్రలతో తీవ్ర ఆందోళనకు గురైన విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల ఇది నిజంగా శుభవార్తే! కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో విశ్వబ్రాహ్మణ కుల ప్రస్తావన లేకపోవడంతో... కార్యాచరణకు దిగిన విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడమే కాకుండా... స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లింది. ఐదు వృత్తులను వేర్వేరు కులాలుగా గుర్తించారని, దీని వల్ల అన్ని విధాలా నష్టపోతున్నామని వివరించింది. విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల సమస్యను పరిష్కరించాలని అక్కడే ఉన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను సీఎం ఆదేశించారు.

ఈమేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ బృందం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసింది. విభజించబడిన 5 వృత్తులను తిరిగి ఒక్కటిగా గుర్తించాలని కోరింది. వెంటనే మంత్రి పొన్నం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు ఫోన్ చేసి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సమస్యను పరిష్కరాల్సిందిగా ఆదేశించారు. ఆ వెంటనే జేఏసీ బృందం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయానికి వెళ్లి, చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు తిరుమల సురేందర్, రాపోలు జయప్రకాశ్‌లను కలిసి... ఐదు వృత్తులను గతంలో లాగే విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేసింది. సమస్యను సావధానంగా విన్న చైర్మన్ నిరంజన్, వచ్చే వారం జరిగే బీసీ కమిషన్ సమావేశంలో ఈ మేరకు చర్చించి ఆమోదిస్తామని, ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు. విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ బృందంలో దేవరకొండ కాళిదాస్, భూంపల్లి రాజమౌళి చారి, కాంగ్రెస్ పార్టీకి చెందిన భువనగిరి చైర్‌పర్సన్ తంగళ్లపల్లి రవికుమార్, విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అధ్లూరి రవీంద్రా చారి, వేదాస్ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

# హైదర్ నగర్ లో అస్తవ్యస్తంగా సర్ కార్యక్రమం: ఎండి కలీం




**శేర్లింగంపల్లి హైదర్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి ) జూలై 13** కాంగ్రెస్ ప్రభుత్వం సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో నిర్వహించడంలో ఫెయిల్ అయ్యిందని బి ఆర్ ఎస్ పార్టీ హైదర్ నగర్ సీనియర్ నాయకులు మహ్మద్ ఖలీమ్ అన్నారు. మొక్కుబడిగా అప్లికేషన్ ఫామ్ లు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు అని ఆయన అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి లోని నందమూరి నగర్, హైదర్ నగర్, ప్రశాంత్ నగర్, రామ్ నరేశ్ నగర్, మిత్రా హిల్స్ , సంఘ మిత్ర స్కూల్ బి ఎల్ వో లు కొందరు అంకిత భావం తో పనిచేస్తూ, మరికొందరు బాధ్యత రాహిత్యంగా నిరక్షరాస్యత కలిగిన పేద వర్గాలకి కనీస అవగాహన లేకుండా అప్లికేషన్ ఫామ్ లు చేతిలో పెట్టీ చేతులు దులిపేసుకుంటున్నారు. వారికి రాయడం చదవడం రాదు. ఒక్కో బి ఎల్ వో వద్ద సుమారు గా 500 అప్లికేషన్ ఫామ్ లు మిగిలి ఉన్నాయని సరియైన అవగాహన కల్పించకుండా ప్రభుత్వ అధికారుల పనితీరు వల్ల ఓటు హక్కు కోల్పోతే బాధ్యత ఎవరిది అని హైదర నగర్ ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి నీ మొహమ్మద్ ఖలీమ్ ప్రశ్నించగా మంగళ వారం రోజు మజీద్ గల్లీ ప్రభుత్వ పాఠశాల లో అవగాహన కార్యక్రమంను నిర్వహి స్తామని బి ఎల్ వో కి అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. తన వద్ద ఉన్న కొంతమంది యువకులను సైతం బిఎల్ఓ చేసే పనిని చేసేతందుకు ఆయా ఇండ్లకు పంపించడం జరుగు తుందని తెలిపారు. ఇదే అవగాహన కల్పించిన బి ఎల్ ఓ లు అందరూ ఉండినట్లయితే ఈరోజు చాలామంది హోటల్ దగ్గర చేరినటువంటి 500కు పైచిలుకు సార్ ఫారాలను మిగిలి ఉన్నట్లు తాను గుర్తించి అధికారులను అడిగానని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులివ్వాలి**

**జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరు వెంటనే ప్రారంభించాలి**

**జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్**

**సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలి**

**హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్**

**హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసన**




హైదరాబాద్ జులై 13:రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం ప్రకటించినప్పటికీ, ఆ ప్రక్రియ ముందుకు సాగటంలేదని అన్నారు. ఇండ్ల జాగల మంజూరుకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘానికి స్పష్టమైన ఆదేశాలివ్వాలని సీఎంను కోరారు. టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం హెచ్ యు జే ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, డీఆర్వో నారాయణని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ మాట్లాడుతూ... నిబంధనల పేరుతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. అర్హత ఉంటే నిబంధనలను సడలించైనా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సబ్ కమిటీ పేరుతో కాలయాపన జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన ఆర్టీసీ బస్ పాస్ లకు సంబంధించి 1/3 ఫేర్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని చెప్పారు. టోల్ చార్జీలు, సెస్ పేరుతో జర్నలిస్టులపై అదనపు భారం పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికే అమలవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు మెట్రో రైలులో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. హెచ్ యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్ మాట్లాడుతూ. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈనెల 15న హైదరాబాద్ లో ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. డీజేఎఫ్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడీటేషన్ల జారిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. హెచ్ యూజే – టీడబ్ల్యూజేఎఫ్ కార్యక్రమాలకు డీజేఎఫ్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె నిరంజన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు చిట్యాల మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు బి దామోదర్, పీ సర్వేశ్వర్ రావు, ఎం రమేష్, జీ వీరేష్, ఎస్ రమేష్, బి కాలేబ్, జీ రేణయ్య, సహాయ కార్యదర్శులు ఎం జీవన్ రెడ్డి, ఎస్ మాధవరెడ్డి, పి లక్ష్మణ్ రావు, కార్యవర్గ సభ్యులు కె లలిత, పీ విజయ, టీ రాజేష్ కుమార్ , బస్వరాజు, రాజశేఖర్, వెంకట్, వినోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతా కల్తీయేనా....
# ప్రజల ప్రాణాలతో చలగాటం...

**ఇస్తారాజ్యంగా హోటల్ నిర్వహణ..**
**ఎక్కడపడితే అక్కడగా వెలుస్తున్న బిర్యాని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు**
**హోటల్స్ లోను కల్తీ ఆహారం..**
**మసకబారి పోతున్న ఫుడ్ సేఫ్టీ యాక్ట్ 2006**
**నిద్ర వ్యవస్థలో ఫుడ్ సేఫ్టీ అధికారులు..**





**చంద్రుగొండ జులై 12 ప్రజబలం ప్రతినిధి:-** స్వార్థ ప్రయోజనాల దేయంగా, ధనార్జనే లక్ష్యంగా ఇష్ట రీతిన వ్యవహరిస్తున్న బిర్యాని ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, హోటల్ నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆహారం అందించే విషయంలో నిబంధనలన్నీ తుంగలో తొక్కుతున్న నిర్వాహకులు, కలుషిత, కల్తీ ఆహారాలను వినియోగదారులకు విక్రయించి, ప్రజల ఆరోగ్యానికి తీరని చేటూ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిఘ కొరవడం, అర కొరక దాడులు చేస్తున్నడంతో ఫుడ్ స్టాల్స్ ,హోటల్ నిర్వాహకుల ఆగడాలకు కల్తీ పనులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

జిల్లాలో , మండలాలలో, గ్రామాలలో గంటకో హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వెలుస్తూ, ప్రజలకు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్నాయి. వాస్తవంగా ఆహారాన్ని కలుషితం చేసినా, ఆహారాన్ని అందించకపోయినా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ యాక్ట్ 2006 , జైలు శిక్ష విధిస్తారు. అయితే ఈ చట్టం పై వ్యాపారస్తులకు ఏమాత్రం భయం లెదు. నిబంధనలకు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తె లిసినా తమని ఎవరు ఏమి చేస్తారులే అన్నధీమా వారిలో కనపడుతోంది. దీంతో ఇష్టారీతిన ఆహారాన్ని కలుషితం చేసేస్తూ, ప్రజల ప్రాణాలమీదకు తెచ్చేస్తున్నారు.

ఇటీవల ఎక్కడ పడితే అక్కడ బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ విపరీతంగా వెలుస్తున్నాయి . మేజర్ పంచాయతీల నుంచి మండల కేంద్రాలు, పట్టణాల , నగరాల్లోని ప్రధాన సెంటర్లలో, రోడ్ల పక్కన, వీధుల్లో ఒక వెలుగు వెలుగుతున్నాయి. లాభసాటి వ్యాపరంగా ఉండటంతో అనేక మంది ఈ బిర్యా నీ, ఫస్ట్ ఫుడ్ సెంటర్లను నెలకొల్పుతున్నారు. ఈ క్రమంలో తమిళనాడు, కర్ణాటక ,ఒరిస్సా ,ఛత్తీస్గడ్ , పంజాబ్ అని ఇతర రాష్ట్రాలనుంచి ఫుడ్ మాస్టర్లను కూడా జీతానికి ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే ఈ ఫుడ్ సెంటర్లలో విక్రయించే ఆహారంలో తీవ్ర కల్తీ జరుగుతోంది. కుళ్లిన, మిగిలిపోయిన మాంసం, ఎక్కడో తయారుచేసిన డాల్డా/ నూనెలు, పదేపదే వాడిన నూనెలు ఉపయోగిస్తున్నారు. అలాగే ఆహారం ఆకర్షణీయంగా ఉండేందుకు ఇష్టారీతిన ఫుడ్ కలర్. యాడెడ్ ఫ్లేవర్స్ ఉపయోగిస్తున్నారు. కారం, పసుపు, తదితర మసాలా దినుసులు కూడా రెండవ రకం వాడూతున్నారు. ఈ సెంటర్లో స్వచ్ఛమైన తాగునీరు కూడా ప్రజల కు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలోనే ఈ ఆహారాలను తీసుకుంటున్న ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. టైఫాయిడ్, అతిసారం వంటి రోగాల బారిన పడుతున్నా రు. దీర్ఘకాలంలో ఈ కలుషిత ఆహారం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని ప్రజలు కొని తెచ్చుకుంటున్నారు. హోటల్లో నూ పరిస్థితులు దారుణం హోటల్స్, ధర రక రకాల టిఫిన్, భోజన శాలల్లోనూ పరిస్థితి అంతా ఆశాజనకంగా లేదు. నిల్వ ఉంచిన ఆహారపదార్థాలను మళ్లీ ఫ్రెష్ వండి వార్చుతున్నారు. అలాగే ఉదయం వండిన వంటనే వేడి చేసి ఇస్తున్నారు. నాన్వెజ్ ఐటమ్స్ అయితే ఫ్రీజ్లో పెట్టి, మళ్లీ మరుసటి రోజు వేడి చేసి ఇస్తున్నారు. ఈ ఆహార పదార్థాలు తీసుకుంటున్న వినియోగదారుల కు గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ ఏర్పడుతోంది. వారి ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తున్నాయి. ఇక హోటల్లో ప్లేట్లు, గ్లాసులు, టేబుల్స్, వాష్ ఫ్రూమ్స్ ఇలా అన్నీ చాలా అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. చెఫ్లు, వంట మాస్టర్లు కూడా కనీస నియమ, పాటించటంలేదు. వడ్డన చేసేవారు కూడా చేతికి గ్లాజులు, తలకు హెయర్ క్యాప్ / నెట్లు ఉపయోగించడం లేదు. దీంతో అనేక సందర్భాల్లో తల వెంట్రుకలు భోజనాలు , కూరల్లో పడుతున్నాయి.

ఫుడ్ సేఫ్టీ చట్టాన్ని సక్రమంగా అమలుచేస్తేనే.! ప్రజలకు కలుషిత ఆహారం, కల్తీ లేదా నిల్వ ఆహారానన్ని విక్రయిస్తే సంబంధిత ఫుడ్ స్టాల్స్, హోటల్స్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. వినియోగదారునికి నాణ్యతతో కూడిన ఆహారాన్ని అం దించేందుకు ప్రభుత్వం 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ యాక్, 2006'ను తీసుకొచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్

51,52,53,54,57 ప్రకారం నాణ్యతలేని ఆహారాన్ని విక్రయిం చినా, ఆహారంలో కల్తీ ఉన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఆహారంలో కల్తీ ఉందని, నాణ్యత లోపించిందని, హాని కర పదార్థాలు ఉన్నాయని పరీక్షల్లో తేలితే పెద్దస్థాయిలో జరిమానా విధిస్తారు. చేసిన తప్పునే మళ్లీ, మళ్లీ చేస్తే మూడు నెలల నుశీచి రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని వినియోగదారుడు మరణిస్తే రూ. 5 లక్షల నష్టపరిహారం ఉంటుంది. అయితే ఈ చట్టం అమల్లోకి వచ్చి దాదాపు 18 సంవత్సరరాలు అవుతున్నా ఇంకా దీనిపై కొందరు అవగాహన లేదు. మరికొందరికి అవగాహన ఉన్నా.. ఎవరు ఏం చేస్తారుల లె అన్న ధోరణిలో పదే.. పదే కల్తీకి పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

## విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రుల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**పెద్దపల్లి, జూలై-13, ప్రజాబలం ప్రతినిధి :** జిల్లాలో చేపట్టిన విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో కొనసాగుతున్న విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.



మంథని 50 పడకల ఆసుపత్రి, గుంజపాడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండం నర్సింగ్ కళాశాల, వైద్య కళాశాల హాస్టల్, పెద్దపల్లి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు, పీఎం శ్రీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు, ఇతర మౌలిక వసతుల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ఏఈతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్లూర్ లో 33కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 13(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో ఎన్నో ఏళ్ల కల ఏనాడు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి ప్రియతమ నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో పట్లూర్ గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాంతాల్లో వచ్చే కరెంటు చిన్న వర్షం పడిన గాలి తుఫానులు వచ్చిన కరెంటు పోవడం రావడం ఎలా అనేక సమస్యలు ఎదుర్కోవడం జరిగింది ఏనాడు పట్లూరులో సబ్ స్టేషన్ ఏర్పాటు కావడం మర్పల్లి సబ్‌స్టేషన్ పై లోడ్ తగ్గడం మరియు పట్లూర్ సబ్ స్టేషన్ లో కొత్తవారికి ఉపాధి కల్పించడం మరియు సరిపడు కరెంటును ఆయా గ్రామాలకు అందడం ఒక బాధ్యతగా పట్లూరు పరిసరాల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో లాభదాయకమని తెలిపారు కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలసురేష్ యాదవ్ ,గ్రామ సర్పంచ్ పరుశురాం, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినట్టు తెలిపారు

## పట్టుదలతోకరాటే లో వరల్డ్ రికార్డు సాధించిన పంచలింగాల్ కేసారం పాండు

**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామ వాస్తవ్యులు కేసారం పాండు చిన్నతనం నుండి ఆటలు అయినా కసరత్తు అయినా గేమ్స్ అయినా చాలా కష్టపడి చిన్ననాటి నుండి పట్టుదలతో విజయాలు సాధించేవాడు ఆనాటి నుండి కరాటే అంటే పట్టుదలతో నేర్చుకొని మండల స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి వరల్డ్ వరకు ఎదగడం అంటే ఇది మామూలు విషయం కాదు అలాంటిది మా మారుమూల గ్రామం నుండి వరల్డ్ వరకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు ఆయనలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రభుత్వం నుండి అధికారికంగా అనౌన్స్మెంట్ చేయడం చాలా సంతోషంగా ఉందని స్నేహితులు బంధుమిత్రులు కుటుంబ సభ్యుల సంతోషం వ్యక్తపరిచారు










ఖైరతాబాద్ (హైదరాబాద్ సెంట్రల్) జిల్లాలోని అంబర్‌పేట్, ఖైరతాబాద్, నాంపల్లి, గోషామహల్ మరియు కార్వాన్ అనే 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 150 కి పైగా SIR సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశాము!!

SIR లో భాగంగా గణన ఫారమ్‌లను నింపడంలో పౌరులకు మా కార్యకర్తలు నిరంతరం సహాయం చేస్తున్నారు!! నేను వ్యక్తిగతంగా 70 కి పైగా SIR సహాయ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాను!

<u>మోతా రోహిత్ ముదిరాజ్</u>

<u>అధ్యక్షులు</u>

<u>ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ</u>

# పవన్ ట్రాప్ లో జగన్

నెల్లూరు, జూలై13, రాజకీయాలు ఇలానే ఉండాలని లేదు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు అనరు. చాణక్య నీతి ఆధారంగా రాజకీయాలు సాగుతూ ఉంటాయి. రాజకీయం అంటేనే పరమపద సోపానం లాంటిది. నిచ్చెనలు.. పాములు.. ఇలా చాలా ఉంటాయి. ఇందులో తెలివిగా వ్యవహరించిన వారు మాత్రమే పరమపద సోపానంలో విజయం సాధించగలుగుతారు.గతంలో ఏపీ రాజకీయాలలో వైసీపీ అధినేత రకరకాల చక్రవ్యూహాలు రచించేవారు. ఆయన వెంట నాడు విజయసాయిరెడ్డి.. వంటి నాయకులు ఉండేవారు. వారు తమ బుర్రకు పదును పెట్టి ఆలోచనలు చేసేవారు. వాటిని జనంలోకి తీసుకెళ్లేవారు జగన్. తద్వారా నాడు టిడిపి ప్రభుత్వానికి.. జనసేన పార్టీకి ఇబ్బందికరమైన వాతావరణం కలిగించేవారు. జగన్ వేసిన ఉచ్చులలో ప్రధానంగా వారు చిక్కుకునేవారు. 2019 ఎన్నికల్లో జరిగింది అదే. అందువల్లే జగన్ ఏకపక్షంగా అధికారంలోకి రాగలిగారు.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. టిడిపి తరఫున మహాసేన రాజేష్ సోషల్ మీడియాలో గట్టిగా మాట్లాడేవారు. నాడు మహాసేన రాజేష్ పవన్ కళ్యాణ్.. జగన్ ను విమర్శించేవారు. చంద్రబాబును ఒక్క మాట కూడా అనేవారు కాదు. ఇటీవలి ప్రశ్న రావణ్ కూడా ఏపీ సీఎం, ఐటీ మంత్రిని ఒక్క మాట అనలేదు. కేవలం పవన్ కళ్యాణ్ మీద మాత్రమే దాడి చేసేవారు. ఇష్టానుసారంగా మాట్లాడేవారు. జడ శ్రావణ్ కూడా జన సేన అధినేత ను టార్గెట్ చేసుకొని విమర్శించేవారు.. అయితే ఎన్నడూ కూడా ఏపీ సీఎం, ఆయన కుమారుడిని విమర్శించే వారు కాదు.రావణ్.. జడ శ్రావణ్ వ్యవహార శైలి రోజురోజుకు దారుణంగా మారుతున్న నేపథ్యంలో..పవన్ కళ్యాణ్ పై. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. జనసేన నాయకులకు కడుపు రగిలిపోయింది. పవన్ కళ్యాణ్ నుంచి ఆదేశాలు రావడంతో వారు కేసులు పెట్టడం మొదలుపెట్టారు. ఫలితంగా పోలీసులు కేసులు కట్టి రావణ్ మీద చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. ఒకరకంగా పోలీసులకు అరెస్ట్ చేసే పరిస్థితి మాత్రమే కల్పించి.. తాను ఏంటో నిరూపించుకున్నారు పవన్. ఈ విషయంలో టిడిపికి కూడా పవన్ కళ్యాణ్ మాటకు ఊ కొట్టడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.పవన్ కళ్యాణ్ గట్టిగా నిలబడడంతో రావణ్ లాంటివాళ్ళు ఇప్పుడు నోరు మూసుకొని కూర్చున్నారు. వాస్తవానికి ఇక్కడ రావణ్ లేదా శ్రవణ్ వల్ల వైసీపీకి పెద్దగా ఉపయోగం లేదు. ఎందుకంటే వైసీపీకి దళిత క్రైస్తవులు ఓట్లు ఆల్రెడీ ఉన్నాయి. మొదటి ఎన్నికల్లో కొంత మాత్రమే తగ్గాయి. ఎస్సీ.. ఎస్టీలు కూడా జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నారు. అలాంటప్పుడు శ్రావణ్ విషయంలో.. రావణ్ విషయంలో జగన్ ఎందుకు తొందర పడుతున్నారు.. ఎందుకు ఆయన వకాల్తా పుచ్చుకుంటున్నారో అర్థం కావడం లేదు. పవన్ కళ్యాణ్ వేసిన ట్రాప్ లో పడి జగన్ ఇబ్బంది పడుతున్నారు. ఇదే సమయంలో హిందువుల పట్ల జగన్మోహన్ రెడ్డిని విలన్ లాగా చిత్రీకరించే ప్రయత్నాన్ని పవన్ విజయవంతంగా పూర్తి చేశారు.

# భయమా..ప్రకాష్ రాజ్ ?

హైదరాబాద్, జూలై 13, యూట్యూబర్ రావణ్ దేశద్రోహం, ఉపా చట్టం కింద అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన ఉదంతంలో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ పేరు ప్రముఖంగా తెరపైకి రావడంతో సోషల్ మీడియాలో ఆయనపై పెద్ద ఎత్తున ట్రోలింగ్, ప్రచారం మొదలైంది. దీనిపై ప్రకాష్ రాజ్ నా ప్రశ్నించే గొంతును ఎవరూ ఆపలేరంటూ కొత్తగా వీడియో విడుదల చేశారు. తాను మౌనంగా లేనని, జనసైనికులు, కొన్ని ఛానళ్లు, యూట్యూబర్లు చేస్తున్న అబద్ధాల ప్రచారాన్ని గమనిస్తున్నానని తెలిపారు. వీటన్నిటికీ దిగజారండి, దిగజారుతూనే ఉండండి అని వ్యాఖ్యానిస్తూ, వారి దిగజారుడుతనాన్ని ప్రపంచం చూస్తోందంటూ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ పైపైన ఎంత ధైర్యంగా మాట్లాడుతున్నా.. లోపల మాత్రం కేసు తీవ్రత చూసి తీవ్ర ఆందోళనలో ఉన్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. దేశద్రోహం కేసులో ఇరుక్కున్న రావణ్‌తో ప్రకాష్ రాజ్‌కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనేది ప్రధాన ఆరోపణ. రావణ్‌తో పాటు కొంతమంది ఒక ముఠాగా ఏర్పడి, ఏపీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యూహాత్మక కుట్రలు చేశారనే ప్రచారం గట్టిగా నడుస్తోంది. గతంలో రావణ్ చేసిన పలు వివాదాస్పద పోస్టులను, వీడియోలను ప్రకాష్ రాజ్ సపోర్ట్ చేస్తూ రీట్వీట్లు చేయడం.. ఇప్పుడు ఈ విచారణ తన దాకా వస్తుందనే భయంతోనే ఆయన ప్రశ్నించే గొంతు అంటూ ముందస్తు రక్షణ కవచం వెతుక్కుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రకాష్ రాజ్ కెరీర్ అంతా పరిశీలిస్తే.. ఆయన ఎప్పుడూ సమాజం కోసమో, సామాన్య ప్రజల సమస్యల కోసమో క్షేత్రస్థాయిలో ప్రశ్నించిన దాఖలాలు లేవనేది బహిరంగ రహస్యం. ఆయన వేసే ప్రశ్నలు కేవలం ఒక వర్గాన్ని టార్గెట్ చేసేలా, ఆయన వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలకు ఉపయోగపడేలా మాత్రమే ఉంటాయనే వాదన బలంగా ఉంది. అందుకే ప్రజాసమస్యలపై స్పందించని ఆయన ప్రశ్నల ను సామాన్యులు పెద్దగా పట్టించుకోరు. కానీ, ఈసారి వ్యవహారం కేవలం రాజకీయ విమర్శలతో ఆగిపోయేలా లేదు. ప్రభుత్వ నిఘా వర్గాలు, పోలీసులు ఈ డిజిటల్ కుట్రల వెనుక ఉన్న అసలు లింకులను పక్కా ఆధారాలతో బయటకు తీస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానులే కాబట్టి, నిజాలు పూర్తిగా నిరూపితమైతే ప్రకాష్ రాజ్ సైతం లీగల్ చిక్కులను, కఠిన చర్యలను ఎదుర్కోక తప్పదని భావిస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారంలో పోలీసుల తదుపరి అడుగులు ప్రకాష్ రాజ్ మెడకు చుట్టుకునేలా కనిపిస్తున్నాయి. అరెస్ట్ అయిన రావణ్ మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్‌లలో లభ్యమైన కీలక డేటా, చాటింగ్ హిస్టరీతో పాటు.. ఈ ఛానల్‌కు ఫండింగ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గమన అనే మహిళను పోలీసులు త్వరలోనే విచారించనున్నారు. గమన నోటీసుల విచారణలో తేలే అంశాలు, రావణ్ ఫోన్ డాక్యుమెంట్లు క్రోడీకరిస్తే.. ఈ సోషల్ మీడియా నెట్‌వర్క్ వెనుక ప్రకాష్ రాజ్ పాత్ర ఏంటనేది అధికారికంగా బయటపడే అవకాశం ఉంది. తెరవెనుక నడిచిన అసలు కథ స్క్రిప్ట్ బయటకు వస్తే, అది ప్రకాష్ రాజ్ కే సమస్యలు తెచ్చిపెట్టవచ్చు.

# బీజేపీకి చుక్కలు చూపిస్తున్న పీకే

పాట్నా, జూలై 13 బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే పేరు మార్మోగుతోంది.. అదే ప్రశాంత్ కిషోర్ . మూడు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీకి అజేయమైన కోటగా ఉన్న బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పీకే ఎంట్రీ ఇవ్వడమే ఆలస్యం, అక్కడ పొలిటికల్ మైండ్ గేమ్‌తో కమల దళానికి ఆయన చుక్కలు చూపిస్తున్నారు. నామినేషన్ వేసిన కేవలం 24 గంటల వ్యవధిలోనే బీజేపీ అభ్యర్థి అభిషేక్ సిన్హా అర్ధాంతరంగా బరి నుంచి తప్పుకున్నారు. ఒకప్పుడు తెరవెనుక ఉండి దేశవ్యాప్తంగా ఎందరో నాయకులను గెలిపించిన ఈ కింగ్‌మేకర్, ఇప్పుడు తానే నేరుగా ప్రజాక్షేత్రంలోకి దిగి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు.బంకీపూర్ ఉపఎన్నిక బరిలో ప్రశాంత్ కిషోర్ స్వయంగా నిలబడటంతో బీజేపీ తీవ్ర ఆత్మరక్షణలో పడింది. పీకే లాంటి చాణక్యుడి ముందు అభిషేక్ సిన్హా చాలా బలహీనమైన అభ్యర్థి అని ఆ పార్టీ అంతర్గత సర్వేల్లో తేలడమే కాకుండా, ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద ఆర్థిక లావాదేవీల చిట్టా పీకే చేతికి చిక్కిందనే ప్రచారం పట్నా రాజకీయాలను కుదిపేస్తోంది. ఆ ఆధారాలు ఎన్నికల ప్రచారంలో బయటపడితే పార్టీ పరువు గంగలో కలుస్తుందని భావించిన అధిష్టానమే, బంటితో బలవంతంగా నామినేషన్ ఉపసంహరింపజేసింద భావిస్తున్నారు. ఈ పరిణామంతో, ప్రత్యర్థులను ఈడీ, సీబీఐలతో భయపెట్టే బీజేపీ.. ఇప్పుడు ఓటమి భయంతో తానే రంగు మార్చి పారిపోతోందంటూ పీకే వేసిన సెటైర్లు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.నష్టనివారణ చర్యల్లో ఓ బీజేపీ యువజన విభాగంలో పనిచేసే నీరజ్ కుమార్ సిన్హాను కొత్త అభ్యర్థిగా అత్యవసరంగా బరిలోకి దించింది. ఐదుసార్లు వరుసగా గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాజ్యసభకు వెళ్లడంతో ఖాళీ అయిన ఈ స్థానం, కమలదళానికి అత్యంత ప్రతిష్టాత్మకం. గత 2025 ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారిపై నితిన్ నవీన్ 51 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. అయితే, ఇప్పుడు పీకే స్వయంగా రంగంలో ఉండటం, ఆర్జేడీ తరఫున మళ్లీ రేఖా కుమారి పోటీలో నిలవడంతో ఈ ఉపఎన్నిక రసవత్తరమైన త్రిముఖ పోరుగా మారింది.జులై 30న జరగబోయే పోలింగ్, ఆగస్టు 3న వచ్చే ఫలితాలను ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ భవిష్యత్తుకు ఒక రెఫరెండం గా ప్రకటించారు. మొదటి విడతలోనే అభ్యర్థిని మార్చాల్సి వచ్చేలా చేసి బీజేపీ డిఫెన్స్‌లో పడిందనే నెరేటివ్‌ను సెట్ చేయడంలో పీకే ఇప్పటికే సగం విజయం సాధించారు.

మూడు దశాబ్దాలుగా జనసంఘ్, ఆర్ఎస్ఎస్ మూలాలున్న బంకీపూర్ ఓటర్లు పీకే డిజిటల్ , గ్రౌండ్ మేనేజ్‌మెంట్ ప్రయోగాలకు జై కొడతారా, లేక సాధారణ బూత్ స్థాయి కార్యకర్తని నిలబెట్టిన బీజేపీకే ఓటేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

## ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు ప్రారంభం:

శేర్లింగంపల్లి సాయినాథ్ నగర్ ఫీడర్ మర మ్మత్తుల కారణంగా మంగళవారం రోజు విద్యుత్ కోత ఉంటుందని హైదర్ నగర్ ఏఈ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. సాయినాథ్ నగర్ మయూరి నగర్ ఎస్ఎస్ ప్రశాంత్ నగర్ ఇందిరమ్మ కాలనీ పేస్టు సెట్విన్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు కరెంటు ఉండదని తెలిపారు. అదేవిధంగా లెవెన్ కె.వి.రాం నరేష్ నగర్ పీడర్ మరమత్తుల కారణంగా మరీనాగర్ ఎస్ ఎస్ మిత్ర హిల్స్ ప్రశాంత్ నగర్ ఏఎస్ రాజు నగర్, ఓల్డ్ ఏజ్ హోమ్ తదితర ప్రాంతాలలో కూడా విద్యుత్ కోత ఉంటుందని ఏఈ మాధురి తెలియజేశారు.

# రావణ్ చుట్టూ రాజకీయం

## రంగంలోకి ప్రకాష్ రాజ్,

## గగన... దూరం పెడుతున్న జడ

విజయవాడ, జూలై 13, గత 10 రోజుల నుండి సోషల్ మీడియా , ఎలక్ట్రానిక్ మీడియా లో 'ప్రశ్న రావణ్' పేరు ఏ రేంజ్ లో మారుమోగిపోతుందో చూస్తూనే ఉన్నాం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పీకలదాకా నిండిన ద్వేషం తో , ఇష్టమొచ్చినట్టు బూతులు మాట్లాడడమే కాకుండా, హిందూ దేవుళ్లను దూషించడం, టెర్రరిస్టులకు , నక్సలైట్లకు సపోర్టుగా వీడియోలు చేయడం వంటివి చేసిన ఇతన్ని పోలీసులు జంఖం చట్టం క్రింద కేసులు నమోదు చేశారు. ఇతన్ని అరెస్ట్ చేయడాన్ని అందరూ సామర్దించారు, ఒక్క వైసీపీ పార్టీ శ్రేణులు , యాంటీ నేషనలిస్ట్ భావాలు గల ప్రకాష్ రాజ్ వంటి వారు తప్ప. అయితే నెల్లూరు జైలు లో రిమాండ్ లో ఉన్నటువంటి రావణ్ మొబైల్ ని పరిశీలించిన పోలీసులకు కొన్ని సంచలన నిజాలు తెలిసాయి , రావణ్ అకృత్యాలు , మోసాలు అన్నీ బయటపడ్డాయి.దీంతో అతనికి సపోర్టు చేసిన వారు ఒక్కొక్కరిగా జారుకున్నారు. వైసీపీ పార్టీ వాళ్ళు అయితే కొందరు రావణ్ లాంటోళ్లని మేమెందుకు చేరదీస్తామని తప్పుకునే ప్రయత్నం చేయగా, అంబటి రాంబాబు వంటి వారు రావణ్ కి వైసీపీ పార్టీ న్యాయ సహాయం చేస్తామని మాట ఇచ్చారు. మాట ఇవ్వడమే కాదు , న్యాయ సహాయం కూడా చేస్తున్నారు. దీంతో మొదటి నాలుగు కేసుల్లో రావణ్ కి బెయిల్ ఇప్పించిన జడ శ్రవణ్ వంటి వారు కూడా ఈ కేసు నుండి తెలివిగా తప్పుకున్నారు. ప్రకాష్ రాజ్ కూడా సైలెంట్ అవ్వడం తో , అతనికి నిజాలు తెలిసి సైలెంట్ అయిపోయారని , ఇప్పటికైనా బుద్ధితెచ్చుకున్నారని అంతా అనుకున్నారు. కానీ కట్ చేస్తే కాసేపటి క్రితమే ప్రకాష్ రాజ్ విడుదల చేసిన వీడియో సంచలనంగా మారింది. ఈ వీడియో లో ఆయన ఇప్పటికీ రావణ్ తప్పు చేసినట్టుగా ఒప్పుకోవడం లేదు .అతని కోసం అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు ప్రకాష్ రాజ్. ఆయన మాట్లాడుతూ 'చాలా మంది నేను సైలెంట్ అయిపోయానని అంటున్నారు. నేనేమి సైలెంట్ అవ్వలేదు , మొత్తం చూస్తూ ఉన్నాను, మీరు ఎంత దిగజారిపోతున్నారో గమనిస్తూ ఉన్నాను. అసత్య ప్రచారాలతో నేరుగా ఎమ్మెల్యేలు , ఎంపీలు రంగం లోకి దిగడం, యూట్యూబర్లు , జనసైనికులు, కొన్ని అమ్ముడుపోయిన మీడియా చానెల్స్ చేస్తున్న ప్రచారాలను గమనిస్తున్నాను. వీటి అన్నిటికీ ఒక్కటే సమాధానం చెప్తున్నాను. దిగజారండి , ఇంకా ఇంకా దిగజారుతూనే ఉండండి, మీరు ఎంత దిగజారినప్రవంచంమొత్తంమిమ్మల్ని గమనిస్తూనే ఉంది, మీరుఏమిచేసిన ప్రశ్నించే గొంతుకని ఆపలేరు' అంటూ ఒక వీడియో ని విడుదల చేసాడు ప్రకాష్ రాజ్. దీని పైనెటిజెన్స్తీవ్రస్థాయిలోవిరుచు కుపడ్డారు.

గగన ఎవరు

: ప్రధాన మీడియా పట్టించుకోలేదు. కానీ సోషల్ మీడియా ఊరుకోదు కదా.. లోతుగా తవ్వింది.. అసలు ఏం జరిగింది అని తెలుసుకుంది. చివరికి ప్రశ్న వెనుక ఉన్న అసలు ముసుగును బయటపెట్టింది. తద్వారా నిజం తెలిసింది. ఇంతకీ ఏం జరిగింది.. ఏపీలో ఈ పరిణామం దేనికి దారి తీయ పోతోంది..ఉపా చట్టం కింద బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అతడు ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ ఖైదీగా ఉన్నాడు. వాస్తవానికి రావణ్ ఒక్కడే కాదని.. అతను ఒక్కడు ఇదంతా చేయలేదని.. తెర వెనుక చాలా కథ ఉందని పోలీసులు ఇప్పటికే గుర్తించారు. రావణ్ వెనుక ఉన్న అసలు కథను తవ్వితీయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఒక మహిళ పేరు తెర మీదికి వచ్చింది. ఆమె పేరు గమన..ఇటీవల వైసిపి అధినేత జగన్ విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో కి వచ్చినప్పుడు గమన ఆయనను కలిసింది. అప్పుడు జగన్ ఆమె నెత్తి మీద చేయి పెట్టి ఆశీర్వదించారు. కచ్చితంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దానికి గమన ఉప్పొంగిపోయింది.. ధన్యోస్మి అన్న లెవెల్లో హవ భావాలు ప్రదర్శించింది. జగన్ ను కలిసిన తర్వాత గమన ఎవరు అనే చర్చ మొదలైంది. ఆ తర్వాత పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టడంతో గమనకు సంబంధించిన అసలు విషయాలు బయటపడుతున్నాయి.ప్రశ్న యూట్యూబ్ ఛానల్ కు సీఈవోగా గమన వ్యవహరిస్తోంది. ఈ ఛానలకుసంబంధించిన ఫండింగ్ మొత్తం గమన సమకూర్చుతోంది. రావణ్ తో ఆమె అత్యంత సన్నిహితంగా ఉండేది. అతడితో కలిసి రీల్స్.. కాంట్రవర్షల్ పొలిటికల్ వీడియోలు కూడా రూపొందించేది. వైసిపికి అనుకూలంగా ఉండే సోషల్ మీడియా నెట్వర్క్ లో ఈమె తెరవెనుక అత్యంత కీలకపాత్ర పోషించిందని తెలుస్తోందిప్రశ్న యూట్యూబ్ స్టూడియో.. ఇతర కార్యకలాపాలకు సంబంధించిన రాజకీయ లింకులు మొత్తం విచారణలో బయటపడుతున్నాయి.. వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం మాదినేని ఉమామహేశ్వర నాయుడు సోదరుడికి సంబంధించిన ఒక ప్లాట్ లో ఈ ఛానల్ స్టూడియో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కాంట్రవర్షల్ కంటెంట్.. ఇతర ప్రొడక్షన్ మొత్తం కూడా అక్కడి నుంచే కొనసాగుతోందని సమాచారం. అయితే దీని వెనుక అతిపెద్ద రాజకీయ కుట్ర కోణం ఉందని పోలీసులు ఇప్పటికే గుర్తించారు. కీలకమైన డేటా మొత్తం స్వీకరించారు. ప్రస్తుతం ఈ కేసు తీవ్రమైన రూపు దాల్చడంతో.. పోలీసులు గమనికు అధికారికంగానే నోటీసులు ఇచ్చారు. రావణ్ మొబైల్ ఫోన్.. లాప్టాప్ మొత్తాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలకమైన సమాచారాన్ని.. వీడియోలను పోలీసులు రికవరీ చేశారు.. ప్రశ్న బృందానికి ఇంతటి తెగింపు ఎక్కడిది.. వీరి వెనుక ఎవరున్నారు.. డబ్బులు ఎవరిస్తున్నారు.. అనే అంశాలను పోలీసులు బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# పబ్ లో ప్రమాదం... 27 మంది మృతి

బ్యాంకాక్, జూలై 13 (న్యూస్ పల్స్) థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బ్యాంకాక్‌లోని ఒక పబ్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 27 మంది మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేలోపే ఈ విషాదం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. బ్యాంకాక్ ఉత్తర భాగంలోని నా లాడ్‌ప్రావో పబ్‌లో భారీ మంటలు చెలరేగడం, ప్రధాన ద్వారం నుంచి దట్టమైన పొగ వెలువడడం వీడియోలో కనిపించింది. మందపాటి నల్లటి పొగ ఆకాశంలోకి ఎగసిపడుతుండగా, పబ్‌లోని జనాలు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన దృశ్యాలు వీడియోలో నమోదయ్యాయి. అర్ధరాత్రి సమయంలో ఈ అగ్నిప్రమాదం గురించి తమకు సమాచారం అందిందని అక్కడి పోలీసులు తెలిపారు. థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు.అనంతరం ప్రధాన మంత్రి అనుటిన్ చార్న్విరాకుల్ ఘటనాస్థలిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో 27 మంది మరణించారని, గాయపడిన పలువురిని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. పబ్‌లో ప్రదర్శన ఇస్తున్న తెలిపిన వివరాల ప్రకారం స్టేజ్ సమీపంలోని ఒక సర్క్యూట్ బ్రేకర్ నుంచి పొగ రావడం గమనించిన కొద్దిసేపటికే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, అనంతరం ఒక పేలుడు శబ్దం వినిపించిందని, వెంటనే దట్టమైన పొగ పబ్ అంతటా వ్యాపించిందని చెప్పారు. మృతుల్లో చాలామంది పబ్ వెనుక భాగంలోని మరుగుదొడ్లలో (రెస్ట్‌రూమ్‌లలో) కనిపించారని అనుటిన్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం అనంతరం తీసిన ఫోటోల్లో కాలిపోయిన టేబుళ్లు, కుర్చీలు, పబ్ అంతర్గత భాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు కనిపించింది.ఇలాంటి విషాదకర ఘటనలు థాయ్‌లాండ్‌లో గతంలో కూడా చోటుచేసుకున్నాయి. 2022లో దేశ తూర్పు ప్రాంతంలోని ఒక మ్యూజిక్ పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది మరణించారు. అలాగే, 2009 జనవరి 1న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బ్యాంకాక్‌లోని సాంటికా నైట్‌క్లబ్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 66 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. ఆ ప్రమాదం ఇండోర్ ఫైర్‌వర్క్స్ ప్రదర్శన కారణంగా సంభవించినట్లు అప్పట్లో భావించారు.

# 17న రాయపాడు స్టేషన్ శుభారంభం...

విజయవాడ, జూలై 13, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ శివారు ప్రాంతంలోని రాయనపాడు రైల్వేస్టేషన్ జూలై 17వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. జూలై 17న రైల్వేస్టేషన్ ప్రారంభించేందుకు అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. విజయవాడ రైల్వేస్టేషన్‌పై రద్దీ పడుతున్న నేపథ్యంలో.. ఆ ప్రభావం తగ్గించేందుకు రాయనపాడును శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రూ.35 కోట్లతో ఆధునికీకరణ చేపట్టారు రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ఏపీలో కొత్త రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ సమీపంలోని రాయనపాడు రైల్వేస్టేషన్ జూలై 17న ప్రారంభం కానుంది. విజయవాడ రైల్వేస్టేషన్‌పై రద్దీ తగ్గించేందుకు రాయనపాడు రైల్వేస్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా విజయవాడ శివారు ప్రాంతంలో అభివృద్ధి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 35 కోట్లు ఖర్చు చేసి రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపట్టారు. పనులు పూర్తి కావటంతో జూలై 17వ తేదీ రాయనపాడు రైల్వేస్టేషన్ ఆరంభించేందుకు ముహూర్తం ఖరారైంది.మరోవైపు అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌లు ఆధునీకరించారు. రైలు ప్రయాణికుల కోసం విశ్రాంతి గదులు ఏర్పాటు చేశారు. టికెట్ కౌంటర్లు, టాయిలెట్స్ తీర్చిదిద్దారు. ఆర్వో తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. అలాగే రైలు స్టేషన్ మాస్టర్, ఇతర సిబ్బంది కోసం రైల్వేస్టేషన్‌లో గదులు నిర్మించారు. రైల్వేస్టేషన్ ఎంట్రీతో పాటు మొత్తం ప్రాంగణమంతా పచ్చదనం ఉండేలా తీర్చిదిద్దారు. ఇక్కడ ఇంకో విశేషం ఏమిటంటే స్థానిక ప్రత్యేకతను ప్రయాణికులకు పరిచయం చేసేలా కొండపల్లి బొమ్మల పెయింటింగ్స్ వేశారు.మరోవైపు రాయనపాడు రైల్వేస్టేషన్ మీదుగా ప్రస్తుతం రోజూ 12 రైళ్ల వరకూ రాకపోకలు సాగిస్తున్నాయి. రాబోయే రోజులలో రాయనపాడు రైల్వేస్టేషన్ మీదుగా మరిన్ని రైళ్లను నడపనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రూ.5.77 కోట్లతో ఆధునిక టాయిలెట్లు, ఏసీ ప్రీపెయిడ్ వెయిటింగ్ హాల్ నిర్మించారు.దివ్యాంగుల కోసం మరుగుదొడ్లు నిర్మించారు. రూ.13.33 కోట్లతో ప్లాట్‌ఫామ్‌ల ఆధునికీకరణ.. దివ్యాంగులకు అనువుగా టాక్టైల్ పాత్ ఏర్పాటు చేశారు.

# రామకృష్ణ సేవా మందిరంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



హనుమకొండ జులై 13; శ్రీ రామకృష్ణ సేవా మందిర్, కెఎల్ఎన్ రెడ్డి కాలనీ (80'–0 రోడ్) హనుమకొండ" యందు "ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఉ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిక్స్" డాక్టర్లు పావుశెట్టి శ్రీధర్, కమల్ కిషోర్, సాయికృష్ణ, శ్రీకాంత్ పర్యవేక్షణలో "ఉచిత హోమియో వైద్య శిబిరం" జరిగింది. దాదాపు 35 మంది పేషెంట్స్ అట్టి సౌకర్యాన్ని పొందారు. సేవా సమితి పక్షాన అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి, సభ్యులు, శ్రీలక్ష్మి, లక్ష్మమ్మ, చిర్ర సరోజన యువ విభాగ్ సభ్యుడు నరేష్ సదరు సేవలో పాల్గొన్నారు.

## ఒడిశా గవర్నర్ ను కలిసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్



హైద్రాబాద్ జులై 13 :ఒడిశా రాష్ట్ర గవర్నర్ డా. కంభంపాటి హరిబాబుని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు శాలువా కప్పి పులా గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా దేశ రాజకీయాలు మొదలగు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు.

## విలీనం కాదు... విద్య బలోపేతమే లక్ష్యం కావాలి

### (సి.హెచ్. ప్రతాప్)

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై జరుగుతున్న చర్చ విద్యా రంగంలో కీలక అంశంగా మారింది. ప్రస్తుతం ఉన్న సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను క్లస్టర్ విధానంలో సుమారు 4 వేల సమగ్ర పాఠశాలలుగా పునర్వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఉచిత రవాణా, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందించడమే ఈ విధానం లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది.

అయితే ఈ ప్రతిపాదనపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. పాఠశాలల విలీనంతో విద్యా నాణ్యత మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లల చదువుపై ప్రతికూల ప్రభావం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. సమీపంలోని పాఠశాల విలీనం అయితే చిన్నారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, ముఖ్యంగా బాలికల విద్యకు ఇబ్బందులు తలెత్తడం, పాఠశాల మానివేతల ప్రమాదం పెరగడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యాబోధన కేంద్రాలు మాత్రమే కాదు. సామాజిక సమానత్వానికి, గ్రామీణాభివృద్ధికి, పేద కుటుంబాల భవిష్యత్తుకు అవి బలమైన పునాది. అందువల్ల పునర్వ్యవస్థీకరణకు ముందు ప్రతి ప్రాంతంలోని విద్యార్థుల సంఖ్య, రవాణా సౌకర్యాలు, ఉపాధ్యాయుల లభ్యత, మౌలిక వసతులు, భద్రత, స్థానిక అవసరాలను సమగ్రంగా అధ్యయనం చేయడం అత్యవసరం.

విద్యా సంస్కరణలు కాలానుగుణ అవసరమే. అయితే వాటి విజయాన్ని నిర్ణయించేది భవనాల సంఖ్య కాదు, విద్యార్థులకు అందే విద్యా నాణ్యత. ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, డిజిటల్ విద్య విస్తరణ, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా వసతుల అభివృద్ధి, సమర్థవంతమైన బోధనపై దృష్టి సారిస్తే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది.

విద్య ప్రతి చిన్నారికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కు ఎవరికీ దూరం కాకుండా చూసుకుంటూనే నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. పునర్వ్యవస్థీకరణతో పాటు విద్య అందుబాటు, సమాన అవకాశాలు, నాణ్యత అనే మూడు అంశాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఈ సంస్కరణలు ఆశించిన ఫలితాలను అందించగలవు.

## ఆరుద్ర వేళ దత్తగిరిలో విశేష పూజలు..

**– జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం**

**– శివనామ స్మరణతో మనశ్శాంతి: పీఠాధిపతి**

**జహీరాబాద్, జూలై 13 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు, అర్చనల్లో పాల్గొని శివుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య వైరాగ్య శిఖామణి అవధూత గిరి, తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ ...ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదని తెలిపారు. ఈ రోజున భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం నిర్వహించి, "ఓం నమః శివాయ" మంత్రాన్ని జపిస్తే మనశ్శాంతితో పాటు దైవానుగ్రహం లభిస్తుందన్నారు. శివనామ స్మరణతో ధర్మమార్గంలో నడుస్తూ సనాతన ధర్మ విలువలను ఆచరించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనందగిరి, నందిని శ్రీ, ఆధ్యాత్మిక ప్రవచనకర్త రాచయ్య స్వామి, అర్చకులు శ్రీపాద్ స్వామి, నాగేంద్ర స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# 14న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు ఏబీవీపీ పిలుపు




హైద్రాబాద్ జులై 13 : 14న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు ఏబీవీపీ పిలుపు నిచ్చింది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఉాదీవూ) బషీర్బాగ్ నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిజాం కళాశాలలో మీడియా సమావేశం లో ఏబీవీపీ గోల్కొండ జిల్లా కన్వీనర్ విక్రమాదిత్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.11 వేల కోట్ల స్కాలర్షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎఖీ, మీఖీ నిధులు విద్యార్థుల ఖాతాల్లో జమ కాకపోవడంతో ఉన్నత విద్య కొనసాగించడం అనేక మంది విద్యార్థులకు భారంగా మారిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో విద్యార్థుల హక్కుల సాధన కోసం జూలై 14న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని విక్రమాదిత్య తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఈ బంద్‌కు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఎఖీ, మీఖీ నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో విభాగ్ ఎఖీ కో–కన్వీనర్ సుప్రజ్, నగర కార్యదర్శి సురేందర్, కళాశాల కార్యదర్శి విష్ణు, నగర ఎఖీ కన్వీనర్ రాహుల్, రఘునందన్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్‌సీఎస్‌సీ ద్వారా గత రెండేళ్లలో పరిష్కారమైన కేసులు 60,000కు మాటే:ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ కిషోర్ మక్వానా

**ఆధునికీకరించిన ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ఛైర్మన్**

**ఎన్‌సీఎస్‌సీ హైదరాబాద్ కార్యాలయ పరిధిలో 10,800కు పైగా ఫిర్యాదుల పరిష్కారం,**

**బాధితులకు రూ.33.8 కోట్ల పరిహారం**

హైదరాబాద్, 2026 జులై 13: గడచిన రెండేళ్ల కాలంలో 60,000కు పైగా కేసులను పరిష్కరించి జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) చరిత్ర సృష్టించిందని ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా అన్నారు. ఈ రోజు హైదరాబాద్ కవాడిగూడలో ఉన్న సీజీవో టవర్స్‌లో ఆధునికీకరించిన కమిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎస్‌సీ సభ్యులు వద్దేపల్లి రాంచందర్, ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి శ్రీ గుడే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు న్యాయాన్ని అందించేందుకు, వారి హక్కులను పరరక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌సీఎస్‌సీ కార్యాలయాలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు. రాజ్యాంగంలోని 338 అధికరణకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కమిషన్ పనిచేస్తోందని తెలియజేశారు. గత 75 ఏళ్లుగా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణకూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా గడచిన రెండేళ్లలో 60,000కు పైగా కేసులను పరిష్కరించామనీ, ఇది కమిషన్ చరిత్రలోనే అత్యధికమని ఆయన తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కుల రక్షణ ముఖ్యమైన అంశాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారునికి సకాలంలో న్యాయం అందించాలనే డాక్టర్ అంబేద్కర్ కలను సాకారం చేసేందుకు కమిషన్ కట్టుబడి ఉంటుందని చెప్పారు.



జవాబుదారీతనాన్ని పెంచేందుకు కమిషన్లో అమలు చేస్తున్న బలమైన, చట్టపరమైన యంత్రాంగాల గురించి ఎన్‌సీఎస్‌సీ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ వివరించారు. అవసరమైనప్పుడు నోటీసులను, సమన్లను జారీ చేయడానికీ, ఆదేశాలను పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడానికీ ఎన్‌సీఎస్‌సీకి పూర్తి అధికారాలున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ– ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రస్తుతం అందుతున్న ఆర్థిక సాయం గురించి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలని ప్రజా ప్రతినిధులు, విధాన రూపకర్తలను ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించడంలో, సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఫిర్యాదు పరిష్కారంలో జాప్యాన్ని తొలగించడానికీ, సామర్థ్యాన్ని విస్తరించడానికీ డిజిటల్ సాధనాలను, ఆధునిక మౌలిక వసతులను ఉపయోగించుకొనేందుకు కమిషన్ కట్టుబడి ఉందని ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి గుడే శ్రీనివాస్ తెలియజేశారు. అసలైన లబ్ధిదారులకు ప్రయోజనాలు, చట్టపరమైన రక్షణ అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య విస్తృత సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రాంతీయ శాఖ పనితీరు గురించి ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ జీ సునీల్ కుమార్ బాబు వివరించారు. 2024--2026 మధ్య కాలంలో అత్యుతమ పనితీరు కనబరిచిన శాఖల్లో హైదరాబాద్ ఒకటని ఆయన వెల్లడించారు. ఈ సమీక్షా కాలంలో 10,853 ఫిర్యాదులను పరిష్కరించి.. రాజ్యాంగ హక్కులను పరిరక్షించడడంలో హైదరాబాద్ కార్యాలయం కీలకపాత్ర పోషించింది. అదేవిధంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల (అట్రాసిటీ నిరోధక) చట్టంలోని నిబంధనల ప్రకారం బాధితులకు రూ.33.80 కోట్ల నష్టపరిహారాన్ని అందజేసింది. షెడ్యూలు కులాల హక్కుల తీవ్ర ఉల్లంఘనలకు సంబంధించిన 177 సుమోటో కేసులను నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులతో 127 చట్టబద్ధమైన విచారణలను కూడా నిర్వహించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ కార్పొరేషన్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ షెడ్యూలు కుల సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# - ఎల్-నినో సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధం.

**- ఎల్-నినో పరిస్థితులతో రైతు నష్టపోకుండా మూడు దశల ముందస్తు కార్యాచరణలో మొదటి దశ కార్యచరణ అమలుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశం.**

**- ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**


**- శాస్త్రవేత్తలు సూచించిన యాజమాన్య చర్యలను రైతులకు తెలియజేసి, రైతులు క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేసే విధంగా చూడాలి.**

**- కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి**

**- వాతావరణ, భూగర్బజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై మండలాల వారీగా వారపు బులెటిన్ విడుదల చేయాలి.**

**- 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్-నినోపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తాం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**






వానాకాలం--2026లో ఎల్-నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ (ICRISAT)లో భారత వాతావరణ శాఖ (IMD), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ (IIOR), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (IIMR), సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ (CRIDA) శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధరంగ ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలను ఈ సమావేశంలో సమగ్రంగా పరిశీలించి, శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తుది కార్యాచరణపై మంత్రి చర్చించారు.

ముందుగా వివిధ ఇన్స్టిట్యూషన్స్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఎల్-నినో పరిస్థితులను తట్టుకునేవిధంగా వారు వారు సిద్ధం చేసిన కార్యచరణను మంత్రికి తెలియచేశారు. ముఖ్యంగా కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తట్టుకొనే పంటలు మరియు రకాలు, ఇప్పటికే సాగు చేసిన పంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సమర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి యాజమాన్య చర్యను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, జిల్లాల్లో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అనుబంధరంగ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

తరువాత మాట్లాడిన వ్యవసాయశాఖ డైరెక్టర్ .. ఎల్-నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం, మధ్యలో దీర్ఘకాలిక పొడి పరిస్థితులు (Dry Spells), అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని మూడు దశల్లో రాష్ట్రవ్యాప్త కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా జిల్లా వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు.

జూలై 15 వరకు వర్షాలు ఆలస్యమైతే 16.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, జూలై 30 వరకు ఆలస్యమైతే 13.82 లక్షల క్వింటాళ్లు, ఆగస్టు 15 వరకు వర్షాభావ పరిస్థితులు కొనసాగితే 12.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసి ముందుగానే అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఆ తరువాత మాట్లాడిన ఇరిగేషన్ శాఖ , భూగర్భజలశాఖ, మరియు మిగతాశాఖ అధికారులు మంత్రిగారికి నీటిలభ్యత వివరాలు మరియు విద్యుత్ సరఫరాకు సంబంధించిన రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను వివరించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 33 జిల్లాల వర్షపాతం పరిస్థితులను ప్రభుత్వం రోజువారీగా సమీక్షించాలని మంత్రి తెలిపారు. ప్రస్తుత నివేదిక ప్రకారం 13 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా, 20 జిల్లాల్లో వర్షపాతం లోటు ఉందన్నారు. వర్షాభావ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాల్సిందిగా సూచించారు.

శాస్త్రీయ విధానాలతో ఎల్-నినోను ఎదుర్కోవాలని, దీనికి సంబంధించి రాష్ట్రంలో Dynamic District Specific Response (DSR) విధానాన్ని అమలు చేయాలని మంత్రి సూచించారు. ఇందులో భాగంగా నిజ సమయ వర్షపాతం పర్యవేక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు, నేల తేమ పర్యవేక్షణ, పంటల ఎదుగుదల అంచనా, వాతావరణ ప్రమాద విశ్లేషణ, ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళిక, పొలంలోనే నేల తేమ సంరక్షణ చర్యలు, పంటల వైవిధ్యీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని ఆదేశించారు. వాతావరణ, భూగర్బజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై మండలాల వారీగా వారపు బులెటిన్ లి

ఎల్-నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి తుమ్మల అన్నారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (IMD), నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో ప్రతి వారం మండలాల వారీగా సమగ్ర వ్యవసాయ-వాతావరణ బులెటిన్ (Weekly Agro-Weather Bulletin) విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆగస్టు నెలాఖరు వరకు ప్రతి వారం విడుదల చేసే ఈ బులెటిన్‌లో మండలాల వారీగా నమోదైన వర్షపాతం, రాబోయే వారానికి, నెలాఖరు వరకు ఉండే వాతావరణ పరిస్థితుల అంచనాలు, డ్రై స్పెల్స్ ఏర్పడే అవకాశాలు, గరిష్ఠ--కనిష్ఠ ఉష్ణోగ్రతలు, నేల తేమ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత, సాగునీటి పరిస్థితి, విద్యుత్ సరఫరా, పంటల స్థితి, రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలతో పాటు నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో ఈ నెల, వచ్చే నెలకు సంబంధించిన వాతావరణ అంచనాలను (Weather Forecas) విశ్లేషించి, ఆయా ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉండే నీటి నిల్వలు, ఇన్‌ఫ్లోలు, సాగునీటి లభ్యతపై ఖచ్చితమైన అంచనాలను కూడా బులెటిన్‌లో పొందుపరచాలని మంత్రి స్పష్టం చేశారు. భూగర్భ జలాల శాఖ మండలాల వారీగా భూగర్భ జలాల లభ్యతపై తాజా సమాచారాన్ని అందించి, నీటి వినియోగ ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ వారపు బులెటిన్‌ను రైతు వేదికలు, గ్రామపంచాయతీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికలు, డిజిటల్ ప్లాట్‌ఫారాలు, స్థానిక మీడియా ద్వారా విస్తృతంగా రైతులకు చేరవేయాలని, రైతులకు ఎప్పటికప్పుడు శాస్త్రీయ సమాచారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

శాస్త్రవేత్తలు సూచించిన యాజమాన్య చర్యలను అమలు చేయాలి

ఇక్రిశాట్‌లో జరిగిన సమీక్షలో శాస్త్రవేత్తలు వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభమవడం, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక సూచనలు చేశారు. వర్షపాతం నమోదై భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలని, బ్రాడ్ బెడ్ అండ్ ఫరో (BBF) లేదా రిడ్జ్ అండ్ ఫరో పద్ధతులను అనుసరించాలని, భూమిలో తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలని, నేల తేమను కాపాడేందుకు తరచూ ఇంటర్ కల్టివేషన్ చేపట్టాలని, వర్షాలు కురిసిన తర్వాత మాత్రమే సిఫార్సు చేసిన మోతాదులో నత్రజని, పొటాష్ ఎరువులు వేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.

అలాగే పంటల కీలక ఎదుగుదల దశల్లో ప్రాణాధార నీటిపారుదల అందించడం, వరుస పంటల్లో స్కిప్ రో ఇరిగేషన్ అమలు చేయడం, దీర్ఘకాలిక పొడి పరిస్థితుల్లో 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ (KNO3) ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేయడం, ప్రతి 3.6 మీటర్లకు ఒక డెడ్ ఫరో ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించడం, వ్యవసాయ కుంటల్లో నిల్వ చేసిన నీటిని అవసరమైన సమయంలో వినియోగించడం, అంతర పంటలను ప్రోత్సహించడం, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను తప్పనిసరిగా పాటించాలని శాస్త్రవేత్తలు సూచించారని మంత్రి తెలిపారు.

ఈ సూచనలన్నింటినీ రైతులకు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో చేరవేసి, అమలయ్యేలా జిల్లా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

వరి రైతులకు ప్రత్యేక సూచనలు

శాస్త్రవేత్తలు సూచించనట్టుగా.. ప్రస్తుతం వరి పంట నారుమడి దశలో ఉన్న రైతులు నారు పీకడానికి వారం రోజుల ముందు ఎకరానికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జ+ గ్రాన్యూల్స్ వేయాలని, నాటే సమయంలో నారు ఆకుల చివరలను కత్తిరించి నాటాలని, 15ఐ10 సెంటీమీటర్ల దూరంతో దగ్గరగా నాటి ప్రతి గుంతలో 6--8 మొక్కలు ఉంచాలని, సిఫార్సు చేసిన మోతాదుతో పోలిస్తే 25 శాతం అదనపు నత్రజని ఇవ్వాలని, మొత్తం నత్రజనిలో 70 శాతం నాటే సమయంలో, మిగిలిన 30 శాతం పూత ప్రారంభ దశలో వేయాలని మంత్రి అన్నారు. నీటి పొదుపు కోసం౼ాశ్రీవతీఖ్వ జెవ్ఐఅన్ర ఖఅ౹ ఐతీఎఐఅన్ర (AWD) పద్ధతిని అమలు చేయాలని తెలిపారు.

ఇంకా నారు వేయని రైతులు తక్కువ కాలంలో పండే రకాలతో డ్రై డైరెక్ట్ సీడెడ్ రైస్ (DDSR) విధానాన్ని అనుసరించాలని సూచించారు. కాలువల ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యతను బట్టి వరికి బదులుగా మొక్కజొన్న, సజ్జలు, రాగులు, కందులు, మినుములు, పొద్దుతిరుగుడు, నువ్వులు, అలసందలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.

మొక్కజొన్న, పత్తి రైతులకు అప్రమత్తత అవసరం

ఇప్పటికే సాగుచేసిన మొక్కజొన్న, పత్తి పంటలు ప్రస్తుతం మొలక దశలో ఉన్నందున రాబోయే రెండు వారాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగితే నేల తేమను కాపాడేందుకు కలుపు నియంత్రణ చర్యలు రైతులకు సూచించాలని మంత్రి తెలిపారు.

విత్తనాలు, ఎరువుల కొరత ఉండదు

రాష్ట్రంలో అవసరమైన విత్తనాలు, ఎరువులపై ఇప్పటికే సమగ్ర అంచనా పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలకు అనుగుణంగా అవసరమైన విత్తనాలను ముందుగానే సమీకరించామని, మార్క్‌ఫెడ్, విత్తన సంస్థలు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

'రైతు నేస్తం'లో ప్రత్యేక అవగాహన

'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్-నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ సాగు, నీటి యాజమాన్యం, నేల తేమ సంరక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ పద్ధతులు, శాస్త్రవేత్తలు సూచించిన యాజమాన్య చర్యలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు.

"ఎల్-నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా రైతు నష్టపోకుండా అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం. శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి వ్యవసాయ యాజమాన్య పద్ధతిని క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, వాటిని అమలు చేసే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకోవాలి. ప్రతి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతుకు అండగా ఉంటుంది." అని మంత్రి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, ఇక్రిశాట్ డిప్యూటి డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లేడ్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, కమిషనర్ కోఆపరేషన్ రాహుల్ రాజ్, హాకా ఎండి చంద్రశేఖర్, గిడ్డంగుల శాఖ ఎండి లక్ష్మీ, TGSPDLC CMD జితేష్ పాటిల్, అగ్రి, హార్టికల్చర్ యూనివర్సిటీల వీసీలు జానయ్య, రాజిరెడ్డి, ఇక్రిశాట్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ హరికిషన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిని బంగారు బాతుగా చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ చేశాయి

**కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపు మోడీ ప్రభుత్వ ప్రేమకు నిదర్శనం.**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై13 ప్రజాబలం:**మాజీ ప్రధాని మాన్ మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ హయాంలో పెద్ద ఎత్తున బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు.సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.సింగరేణి కష్టాలను తీర్చేందుకు వేలం లేకుండా తాడిచర్ల-2 బొగ్గు బ్లాకును ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రేమతో కేటాయించిందని ఆయన అన్నారు. సింగరేణి దుస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ఇతర కంపెనీలు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని బ్లాకులు తెచ్చుకున్నాయని, కానీ సింగరేణిని మాత్రం పట్టించుకోలేదని చెప్పారు.

సింగరేణిని అడ్డుపెట్టుకుని పార్టీ ప్రయోజనం కోసం ఓటు బ్యాంకుగా చూసి, గత పదేళ్ల పాటు సంస్థను నాశనం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తెలంగాణ బిడ్డగా ప్రధాని మోడీ దృష్టికి సింగరేణి సమస్యలను తీసుకెళ్లి తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపులో కృషి చేశానని, ఈ గడ్డ నుంచి ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.సింగరేణిని బంగారు బాతు గుడ్డుగా చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ చేశాయని ఆరోపించారు. "అప్పుడు సింగరేణి నిధులు సిద్దిపేటకు, ఇప్పుడు కొడంగల్‌కు వెళ్తున్నాయి. సింగరేణితో ఫుట్‌బాల్ ఆడారు" అని విమర్శించారు.సింగరేణిలో 49 శాతం కేంద్ర వాటా ఉన్నా ఎన్నడూ కేంద్రాన్ని భాగస్వామిగా చేయలేదన్నారు. గతంలో సింగరేణి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే ఆదుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందరావు , మహబూబ్ నగర్ ఎంపీ అరుణ, బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, పార్టీ అనుబంధ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీతో సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షల విరమణ



**సత్తుపల్లిజూలై 13 ప్రజాబలం:** సింగరేణి కాలరీస్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కొనసాగిన రిలే నిరాహార దీక్షలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. అధికారుల న్యాయబద్ధమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో దీక్షలను విరమించినట్లు సంఘం నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని ప్రభుత్వం గుర్తించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన పలు కార్మిక సంఘాలకు వెల్ఫేర్ అసోసియేషన్, డ్రైవర్స్ అసోసియేషన్‌తో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సభ్యులకు సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

అధికారుల డిమాండ్లను ప్రజల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కూడా సత్తుపల్లి శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధికి, అధికారుల సంక్షేమానికి అందరి సహకారం కొనసాగాలని సంఘం ఆకాంక్షించింది.

## ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో 'దీక్షారంభ్--2026' విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభం



**హైదరాబాద్, జూలై 13, 2026: (ప్రజాబలం ప్రతినిధి)** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, హైదరాబాద్‌లో నూతన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల "దీక్షారంభ్--2026" విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం సోమవారం ఐఎఫ్‌హెచ్‌ఈ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. జూలై 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా నూతన విద్యార్థులు విశ్వవిద్యాలయ వాతావరణానికి అలవాటు పడటంతో పాటు విద్యా ప్రతిభ, వృత్తి నైతిక విలువలు మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొచ్చిలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (చీఖూూూ) వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డా.) జి. బి. రెడ్డి ముఖ్య అతిథిగా, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (౯ఈూచీదీ) సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. సీతారాం గౌరవ అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ (డా.) జి. బి. రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం క్రమశిక్షణ, కృషి, నిజాయితీ మరియు నిరంతర అభ్యాసాన్ని అలవర్చుకోవాలని సూచించారు. న్యాయ విద్యలో లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విమర్శనాత్మక ఆలోచన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించుకొని ఉత్తమ న్యాయవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

అతిథి పి. సీతారాం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మరియు ఇతర వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. నేటి యువతే దేశ భవిష్యత్తని పేర్కొంటూ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆరోగ్యకరమైన అలవాట్లు, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించడం ఎంతో అవసరమన్నారు. చట్టాన్ని గౌరవిస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఐఎఫ్‌హెచ్‌ఈ ఇన్‌చార్జి వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డా.) టి. కోటి రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరచడంతో పాటు నైతిక విలువలను పాటిస్తూ సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

అంతకుముందు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) పి. రవిశేఖర రాజు ప్రారంభోపన్యాసం చేస్తూ, "దీక్షారంభ్" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సంస్థ విద్యా సంస్కృతి, విలువలు మరియు అందుబాటులో ఉన్న అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని విజయవంతమైన న్యాయవృత్తికి పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమం ప్రారంభంలో డా. ఎ. అరుణ్ కుమార్, అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్), స్వాగత ప్రసంగం చేస్తూ ఓరియంటేషన్ కార్యక్రమం లక్ష్యాలను వివరించి, నూతన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.

చివరగా డా. గౌరీ బి. చనాల్, అకాడెమిక్ కోఆర్డినేటర్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

జూలై 24 వరకు కొనసాగే ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో నిపుణుల ఉపన్యాసాలు, పరస్పర చర్చలు, అకాడెమిక్ అవగాహన కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు మరియు విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పట్లూర్ సబ్ స్టేషన్ శంకుస్థాపనలో గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 13 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మ ర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా: ప ట్లూర్ గ్రామంలో 33 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు వివిధ గ్రామాల నాయకులు పెద్దలు పాల్గొన్న టు తెలిపారు తుమ్మలపల్లి గ్రామం నుండి ప్రజా జననేత మన్నే పాండు, పంచలింగల్ ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్, మరియు యువ నాయకులు అందరితో కలిసి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు,

# వెంకటాపూర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూలై 13**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట, బూర్గుపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత బీఎల్‌ఓలకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల తహసిల్దార్ గిరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ భవాని ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ ,బి ఎల్ ఓ లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: తహసీల్దార్ దశరథ్



**జహీరాబాద్, జూలై 13 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని బూచినెల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను తహసీల్దార్ దశరథ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్రోల్మెంట్ ఫారాల స్వీకరణ, నమోదు ప్రక్రియ, ఓటరు వివరాల ధృవీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ముగించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలను సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు .గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించిన తహసీల్దార్, ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం"



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూలై 13**ములుగు ములుగు జిల్లా వైద్య కార్యాలయం పిల్లల ఆరోగ్యం మరియు విద్య ప్రగతి మెరుగు పరచడమే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమము జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ములుగులో ఏర్పాటు చేసిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, నులి పురుగులు పిల్లల పోషకాహారాన్ని తినడం వల్ల పిల్లలలో రక్తహీనత, పోషకాహారం లోపం, పిల్లల శారీరక మరియు మానసిక ఎదుగుదల లేకపోవడం , పిల్లలు పాఠశాలకు రాకపోవడం విద్యా ప్రగతికి జరగకపోవడం లాంటివి సంభవిస్తాయని తెలిపారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, మల మూత్ర విసర్జనకు వెళ్ళినప్పుడు పాదరక్షకులు ధరించడం ,శుభ్రమైన త్రాగు నీటిని త్రాగడం మూలంగా ఈ నులిపురుగులను నిరోధించవచ్చునని తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రవేట్ ప్రైమరీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కళాశాలలో మరియు అంగన్వాడి సెంటర్లలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ తోపాటు విద్యాశాఖ బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తెలిపారు. ములుగు జిల్లాను నులిపురుగుల రహిత జిల్లాగా చేయుటకు వైద్యారోగ్య శాఖ కృషి చేస్తుందని వివరించారు. జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగ అనేష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం 13వ తేదీఅఱ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం గా మరియు ఈరోజు అనారోగ్యంతో గాని ఇతర సమస్యలతో స్కూలుకు హాజరుగాని విద్యార్థులకు 20వ తేదీన మొప్ డే గ నిర్వహిస్తున్నామనీ, ఒక 1-2 సంవత్సరం గలిగిన పిల్లలకు1ల2 గోలి చూర్ణాన్ని నీళ్లలో కలిపి ఇస్తున్నామని,2-3 ఒక టాబ్లెట్ను చూర్ణం చేసి ఇస్తున్నామని,4-19 వయసు కలిగిన పిల్లలకు ఒక టాబ్లెట్ చప్పరించి నమలి మింగాల వివరించామని ములుగులో 73, 444 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ప్రత్యేక కార్యాచరణతో నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో , జిల్లా మాస్ మీడియా అధికారి సంపత్ తెలంగాణ రెసిడెన్షియల్ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ బి నర్మదా బాయ్ వైస్ ప్రిన్సిపాల్ ఆర్ స్వాతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు , ఆర్ బి ఎస్ కే డాక్టర్స్ మల్లికార్జున్ శ్రీలత,ఎన్ డి డి కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి డిస్టిక్ ఫార్మసీ ఆఫీసర్ వినోదర్ టీచర్స్ ఉమా శ్వేత ఆస్మా కవిత హెల్త్ సూపర్వైజర్ కి జైసీ రాచల్, రాయినిగూడెం హెల్త్ సూపర్వైజర్ దేవమ్మ ఆరోగ్య కార్యకర్తలు రవీందర్ నర్సమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం

కూకట్ పల్లి. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ గ్రీన్ వ్యూ కాలనీలో స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించిన రమేష్ విస్తృతంగా పర్యటించారు. తాము నివసించేందుకు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు రోడ్లు విద్యుత్తు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడాన్ని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన ఆయన కొద్దిరోజులు వ్యవధి లోనే కాలనీకి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం సర్ పత్రాల పంపిణీ పైన వాటిని పూర్తి చేయడం పైన ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ తమకు ఇచ్చిన పత్రాన్ని పూర్తి చేసి తిరిగి అధికారులకు అందజేయాలని సూచించారు పార్టీకి చెందిన స్థానిక నాయకులు సైతం సర్ పత్రాలను పూర్తి చేయడంపై ప్రజలకు సహకరించాలని సూచించారు.

# బహుళ సాంస్కృతిక దేశంలో మతాల మధ్య సంభాషణ ప్రాముఖ్యత

భారతదేశం వంటి విశాలమైన, వైవిధ్యభరితమైన దేశంలో, విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు చెందిన ప్రజలు పక్కపక్కనే జీవిస్తున్నారు. వారణాసిలోని దేవాలయాల నుండి ఢిల్లీలోని మసీదుల వరకు, గోవాలోని చర్చిల నుండి అమృత్సర్లోని గురుద్వారాల వరకు, ఈ వైవిధ్యం కేవలం కంటికి కనిపించేది మాత్రమే కాదు; ఇది దైనందిన జీవితంలో లోతుగా పాతుకుపోయింది. అయితే, ఇటువంటి వైవిధ్యం సవాళ్లను కూడా తెస్తుంది. వివిధ వర్గాలు ఒకరినొకరు అర్థం చేసుకోలేనప్పుడు అపార్థాలు, మూస ధోరణులు, కొన్నిసార్లు సంఘర్షణలు తలెత్తుతాయి. ఇక్కడే మతాల మధ్య సంభాషణ కేవలం ముఖ్యమైనది మాత్రమే కాదు, అత్యవసరం కూడా అవుతుంది.

విభిన్న మతాలకు చెందిన ప్రజల మధ్య సంభాషణ అంటే, విభిన్న నేపథ్యాలు గలవారు ఒకచోట చేరి మాట్లాడటం, ఒకరి నమ్మకాలను, ఆచారాలను మరొకరు వినడం, అర్థం చేసుకోవడం. ఇది ఎవరి మతాన్నైనా మార్చడం లేదా ఒక మతం మరొకదాని కంటే గొప్పదని నిరూపించడం కాదు. బదులుగా, ఇది పరస్పర గౌరవం, నమ్మకం, శాంతియుత సహజీవనాన్ని నిర్మించడం.

భారతదేశ చరిత్రే ఇటువంటి సంభాషణ యొక్క ప్రాముఖ్యతను మనకు చూపిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన దేశ గుర్తింపునకు కేంద్రంగా ఉంది. మహాత్మా గాంధీ వంటి నాయకులు అన్ని మతాలలోనూ సత్యం ఉంటుందని, వాటన్నింటినీ సమానంగా గౌరవించాలని బలంగా విశ్వసించారు. ఆయన తరచుగా విభిన్న మతాల ప్రజలతో మమేకమై సామరస్యాన్ని ప్రోత్సహించారు. అదేవిధంగా, మౌలానా అబుల్ కలాం ఆజాద్, బహుళ మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే ఉమ్మడి సంస్కృతిలోనే భారతదేశ బలం ఉందని నొక్కి చెప్పారు.

వివిధ మతాల మధ్య సంభాషణల వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాల్లో ఒకటి, అది భయాన్ని, అపార్థాలను తగ్గించడం. తరచుగా, ప్రజలు తమకు తెలియని విషయాలకు భయపడతారు. విభిన్న మతాలకు చెందిన వ్యక్తులు ఒకరితో ఒకరు సంభాషించుకున్నప్పుడు, వారు ఒకరినొకరు ముద్రలుగా కాకుండా మానవులుగా చూడటం ప్రారంభిస్తారు. ఒక హిందువు ముస్లింతో మాట్లాడటం, ఒక క్రైస్తవుడు సిక్కు మాట వినడం, లేదా ఒక జైనుడు బౌద్ధునితో సంభాషించడం వంటి ఈ సాధారణ సంభాషణలు, దీర్ఘకాలంగా పాతుకుపోయిన మూస అభిప్రాయాలను బద్దలు కొట్టగలవు. ప్రజలు ఒకరి నుండి ఒకరు నేరుగా విన్నప్పుడు, దయ, నిజాయితీ, కరుణ, మానవత్వం పట్ల గౌరవం వంటి అనేక విలువలు ఒకరితో ఒకరు పంచుకోబడ్డాయని గ్రహిస్తారు.

నేటి డిజిటల్ యుగంలో, తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. సోషల్ మీడియా కొన్నిసార్లు విభజన కలిగించే కథనాలను పెంచి, సమాజాల మధ్య ఉద్రిక్తతను సృష్టించగలదు. తప్పుడు కథలు లేదా మత బోధనల వక్రీకరించిన వ్యాఖ్యానాలు అపనమ్మకానికి దారితీయవచ్చు. వివిధ మతాల మధ్య సంభాషణ అటువంటి కథనాలకు శక్తివంతమైన ప్రతిఘటనగా పనిచేస్తుంది. సమాజాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నప్పుడు, ప్రజలు పుకార్లను నమ్మే అవకాశం తక్కువగా ఉంటుంది మరియు వాస్తవాలను ధృవీకరించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సంభాషణ జవాబుదారీతనం మరియు అనుబంధ భావనను పెంపొందిస్తుంది, ఇది సమాజం సులభంగా విడిపోకుండా కాపాడుతుంది.

విపరీత భావజాలం మరియు తీవ్రవాదాన్ని నివారించడంలో వివిధ మతాల మధ్య సంభాషణకు మరో ముఖ్యమైన పాత్ర ఉంది. వ్యక్తులు ఒంటరిగా లేదా తమను ఎవరూ అర్థం చేసుకోలేదని భావించినప్పుడు, వారి గుర్తింపును ఉపయోగించుకునే తీవ్రవాద భావజాలాలకు వారు సులభంగా లోనయ్యే అవకాశం ఉంది. సంభాషణ అనేది తమ బాధలను శాంతియుతంగా వ్యక్తం చేయడానికి మరియు వాటిని నిర్మాణాత్మకంగా పరిష్కరించడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇది ప్రజలు తమ మాట వింటున్నారని మరియు తమకు విలువ ఉందని భావించే వాతావరణాన్ని సృష్టిస్తుంది, తద్వారా వారు హానికరమైన మార్గాల వైపు మళ్లే అవకాశాలను తగ్గిస్తుంది.

వివిధ మతాల మధ్య సంభాషణ భారత రాజ్యాంగ విలువలతో కూడా గాఢంగా ముడిపడి ఉంది. రాజ్యాంగం మత స్వేచ్ఛకు హామీ ఇస్తుంది ఇది పౌరులందరి మధ్య సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. అయితే, చట్టాలు మాత్రమే సామరస్యాన్ని సృష్టించలేవు; దీనికి ప్రజల క్రియాశీల భాగస్వామ్యం అవసరం. రాజ్యాంగ విలువలను నిజ జీవిత ఆచరణలోకి తీసుకురావడానికి సంభాషణ సహాయపడుతుంది. ఇది పౌరులు ఒకరి నమ్మకాలను మరొకరు సహించడమే కాకుండా నిజంగా గౌరవించుకునేలా ప్రోత్సహిస్తుంది.

మత నాయకులకు కూడా గణనీయమైన బాధ్యత ఉంటుంది. వారు తరచుగా తమ సమాజాలలో అత్యంత ప్రభావవంతమైన స్వరాలుగా ఉంటారు. వారు శాంతి, గౌరవం మరియు సహజీవనం యొక్క సందేశాలను ప్రోత్సహించినప్పుడు, అది శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతుంది. వివిధ మతాల నాయకుల ఉమ్మడి ప్రకటనలు, ఉమ్మడి వేదికలు మరియు సహకార సామాజిక కార్యక్రమాలు, భేదాలు ఉన్నప్పటికీ ఐక్యత సాధ్యమేననే బలమైన సందేశాన్ని పంపగలవు.

అయితే, మతాల మధ్య సంభాషణ ఎల్లప్పుడూ సులభం కాదు. దీనికి సహనం, నిష్కాపట్యం మరియు విభేదాలు ఉన్నప్పటికీ వినడానికి సుముఖత అవసరం. కొన్నిసార్లు సంభాషణలు అసౌకర్యంగా ఉండవచ్చు, ముఖ్యంగా సున్నితమైన సమస్యలను ప్రస్తావించేటప్పుడు. అయితే, సంభాషణను నివారించడం విభజనలను మరింత తీవ్రతరం చేస్తుంది. దీర్ఘకాలిక సామరస్యం కోసం, కష్టంగా ఉన్నప్పటికీ, నిజాయితీ మరియు గౌరవప్రదమైన సంభాషణలు అవసరం.

మతాల మధ్య సంభాషణ ఉన్నత వర్గాలకు లేదా అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవడం కూడా ముఖ్యం. ఇది గ్రామాలు, చిన్న పట్టణాలు మరియు పట్టణ ప్రాంతాల వంటి క్షేత్రస్థాయికి చేరాలి. సాధారణ ప్రజలు ఒకరితో ఒకరు అర్థవంతమైన రీతిలో మమేకమైనప్పుడు నిజమైన మార్పు సంభవిస్తుంది. అటువంటి ప్రయత్నాలకు సమ్మిళితత్వం కేంద్రంగా ఉండాలి, మహిళలు, యువత మరియు అణగారిన వర్గాల భాగస్వామ్యాన్ని నిర్ధారించాలి.

ముగింపుగా, మతాల మధ్య సంభాషణ అనేది కేవలం వైవిధ్యాన్ని నిర్వహించే సాధనం మాత్రమే కాదు. అది ఒక బలమైన మరియు ఐక్య సమాజాన్ని నిర్మించడానికి పునాది. భారతదేశం వంటి దేశంలో, బహుళ గుర్తింపులు సహజీవనం చేసే చోట, సంభాషణ అనేది భేదాలను కలిపి వాటిని బలాలుగా మార్చే వారధి. మన మతాలు వేరైనప్పటికీ, మన మానవత్వం ఉమ్మడిదని ఇది మనకు గుర్తు చేస్తుంది. ఒకరి మాట ఒకరు వింటూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ, కలిసి పనిచేయడం ద్వారా, వైవిధ్యాన్ని భయపడకుండా, ఆదరించే సమాజాన్ని మనం సృష్టించగలం.

## మహిళా భద్రతకు "సహచరి"

### మల్కాజిగిరి పోలీసులు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం

### తెలంగాణ పోలీసింగ్‌లో నూతన అధ్యాయానికి నాంది

'సహచరి' అమలులో ప్రభుత్వ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) భాగస్వామ్యం

హైదరాబాద్: సమాజంలో మహిళల భద్రతను కేవలం చట్టపరమైన అంశంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావిస్తూ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఒక విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పోలీస్ కమిషనర్ శ్రీమతి బడుగుల సుమతి ఆధ్వర్యంలో ప్రారంభమైన "సహచరి" కార్యక్రమం తెలంగాణ పోలీసింగ్‌కు సరికొత్త దిశానిర్దేశం చేస్తోంది.

మహిళల రక్షణ, సాధికారత, కుటుంబ సంక్షేమం, సామాజిక భద్రత అనే నాలుగు ప్రధాన స్తంభాలపై రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం, పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు మహిళల్లో భద్రతా భావనను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.


ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ (SERP) ను భాగస్వామ్యం చేయడం విశేషం.

మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పోలీస్ శాఖ, స్థానిక సమాజం కలిసి పనిచేసే సమగ్ర నమూనాగా "సహచరి" రూపొందింది.

సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాదు... సమస్యలు తలెత్తకుండా ముందుగానే నివారించడం, బాధిత మహిళలకు అండగా నిలవడం, అవసరమైన చట్టపరమైన, మానసిక, సామాజిక సహాయాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తుంది.

## కంటి ఆపరేషన్‌కు 32,285 ఆర్థిక సాయం అందజేత

### యువ సేవా సమితి మానవత్వానికి నిదర్శనమని ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి జూలై 13 ప్రజాబలం:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుతున్న యువ సేవా సమితి మరోసారి సేవాభావాన్ని చాటుకుంది. చౌడవరం గ్రామానికి చెందిన ఊర్లగంటి చిన్న మౌలాలి కంటి ఆపరేషన్ కోసం యువ సేవా సమితి సభ్యులు, దాతలు సేకరించిన రూ.32,285 ఆర్థిక సాయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు.

చిన్న మౌలాలి ఆరోగ్య పరిస్థితి గురించి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి యువ సేవా సమితికి తెలియజేయగా, సమితి వెంటనే స్పందించి నిధులు సేకరించింది. గతంలో చిన్న మౌలాలి తండ్రికి రూ.40,000 సాయం చేసిన సమితి, ఇప్పుడు కుమారుడికి కూడా సహాయం అందించడంతో ఈ కుటుంబానికి ఇప్పటివరకు మొత్తం రూ.72,285 ఆర్థిక సాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న యువ సేవా సమితి వ్యవస్థాపకుడు జొన్నగడ్డ రాజు, డైరెక్టర్లు, సభ్యులు, దాతలను అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెహనా కమల్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల్ పాషా, బొంతు వేణు, వార్డు కౌన్సిలర్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావు సమక్షంలో బీజేపీ నేత బీఆర్ఎస్‌లో చేరిక



**జహీరాబాద్, జూలై 13 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, సజ్జాపూర్ గ్రామానికి చెందిన కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హరీశ్ రావు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తంజిం, మాజీ సీడీసీ ఛైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కౌన్సిలర్ దీపక్ అప్పి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ధనసరి సూర్య ప్రభ మృతి పట్ల సంతాపం.కుటుంబ సభ్యులను పరామర్శించిన

### జిల్లా ఆత్మ కమిటీ ఛైర్మన్ చిటమట రఘు నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 13**బిఏటూరునాగారం మండలం, శివపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సూర్య ప్రభ మృతి చెందడం పట్ల ములుగు జిల్లా ఆత్మ కమిటీ ఛైర్మన్ చిటమట రఘు సంతాపం వ్యక్తం చేశారు . సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బిఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హోంశాఖపై అసంతృప్తులు...

కాకినాడ, జూలై 13, కూటమిలో కొద్దిపాటి కుదుపు.. హోం శాఖ తీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోలీసులపై కినుక వహించారని తెలుస్తోంది. సోషల్ మీడియా కేసుల విషయంలో దూకుడుగా వ్యవహరించాలంటూ పోలీసు శాఖలోని టాప్ బాస్‌ల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన రెస్పాన్స్ రావడం లేదని ఆయన ఆగ్రహంగా ఉన్నాట.కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో రావణ్ అంశం నడుస్తోంది. ఓ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం.. దానికి జనసైనికులు ఆగ్రహం చెందడం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు కావడం జరిగింది. ఆ తర్వాత నిషేధిత సంస్థల ఐడియాలజీని ప్రోత్సహించేలా.. వీడియోలు రూపొందించారన్న విషయంపై రావణ్‌పై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసే వరకూ అది దారితీసింది.ఈ విషయానికే కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్న తరుణంలో.. ఇప్పుడు కూటమికి మరో సమస్య వచ్చింది.సోషల్‌మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలు, తనపైన కానీ ప్రభుత్వంపైన కానీ.. సోషల్ హార్మోనీని దెబ్బతీసేలా పనిచేస్తున్న వారి విషయంలో కానీ పోలీసులు అనుకున్నంత వేగంగా.. స్పష్టంగా పనిచేయడం లేదని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రశ్న రావణ్ ఒక్కరే కాదు.. మరికొందరిపై కూడా కేసులు నమోదు చేయాలన్నది ఆయన అభిమతమని.. ఆ విషయంలో పోలీసు శాఖ చొరవ చూపిచడం లేదన్న అసంతృప్తి ఆయనలో ఉంది. ఈ విషయాన్ని ఆయన నేరుగా ఓ పోలీసు ఉన్నతాధికారినే అడిగారని కూడా తెలుస్తోంది. విశ్వసనీయంగా తెలిసిన విషయం ప్రకారం ఆయన చాలా సీరియస్‌గానే దీనిపై మాట్లాడారని.. కానీ పోలీసుల నుంచి తాను ఆశించిన సమాధానం రాలేదని తెలిసింది. దీనికి పవన్ కల్యాణ్ నొచ్చుకున్నారని చెబుతున్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నిన్న ఆదివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆందోల్ నియోజకవర్గం లో పర్యటించారు, ఈ పర్యటనలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమాన్ని వేగవంతం చేయటంపై చౌటకూరు, పుల్కల్, జోగిపేట, మున్సిపాలిటీ, ఆందోల్, అల్లదుర్గ్ , వట్పల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్స్, చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో వేర్వేరుగా సమావేశమయ్యారు,ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ, బూతు లెవల్ ఏజెంట్లకు ( బి ఎల్ ఏ ) లకు సూచనలు చేశారు, ఎన్యూమరేషన్ ఫారాలను సరైన విధంగా పూరించడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని( బి ఎల్ ఏ ) లకు మంత్రి దామోదర్ రాజనర్సింహ, దిశానిర్దేశం చేశారు. (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో అలసత్వం లేకుండా బూతుల వారీగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ ) క్షేత్రస్థాయిలో



అందుబాటులో ఉండి, ఓటర్లతో, బూత్ లెవెల్ అధికారులకు ( బి ఎల్ ఓ ) సహకారం అందించాలని, ఫారాల సేకరణలో సమన్వయ చేసుకొని గడువులోగా (జూలై -24) ప్రక్రియను పూర్తిచేసి ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాల్సి ఉన్నందున ప్రతి ఒక్క ఏజెంట్, ముఖ్య కార్యకర్తలు బూతుల వారిగా ఓటర్లతో సమన్వయం చేసుకొని సహకరించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు, ఆందోల్ నియోజకవర్గం లో 100 శాతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమం విజయవంతం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ (బి ఎల్ ఏ ) లు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పీసీసీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డా . రాజీవ్, జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి,చిట్టిబాబు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వట్పల్లి లో పర్యటన



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** నిన్న ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వట్పల్లి మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 30,పడకల అత్యాధునిక ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు, ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనిఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారుపర్యటనలో భాగంగా వట్పల్లి, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, తాహసిల్దార్, కార్యాలయం, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి (ఎంపీడీఓ ) కార్యాలయాల ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 13 (ప్రజాబలం):** ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలు ఆలస్యం చేయకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ఆయన మొత్తం ౨78 అర్జీలులి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దని సూచించారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

నిర్మల్ భైంసా మండలం హాస్గుల్ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో గంగా జలాలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామ పండుగ నిర్వహించడం ఆనవాయితీ అని విడీసీ సభ్యులు వెల్లడించారు.

# సర్ ప్రక్రియకు అందే లక్ష్మణ్ రావు, సుమనలినిల సహకారం.










**గండిపేట ప్రజా బలం ప్రతినిధి 13 జులై 2026** మణికొండ, నెక్నంపూర్ పురజనులారా ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకం కాగా మీ యొక్క మరియు మీ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను సరి చూసుకోవడానికి మరియు అప్‌డేట్ చేయడానికి ఇది సరైన సమయం కావున ప్రజల సేవార్ధం గత వారం రోజులుగా కొనసాగిస్తున్న ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయ సహకారాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున శివాజీ నగర్ కమ్యూనిటీ హాలులో ఉదయం 10 నుండి 1 గంటల వరకు మరియూ సాయంత్రం 4 నుండి 7 వరకూ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, జై రామ్, రవి, ముత్యాలు, భరత్, రఘుల సహకారంతో అనూహ్య స్పందనతో విచ్చేసిన ప్రజల వద్ద ఉన్న ధరకాస్తు ఫాంరంలు పూరించడం, 2002 లో వారి యొక్క లేదా వారి పరివార సభ్యుల ఓటు వివరాలు సేకరించి ఇవ్వడం మరియు స్థానికముగా ఉన్న వారి ఓటుకు సంబంధించిన బూతులెవల్ అధికారి వివరాలు సేకరించి తెలుపడం తదితర అంశాల వివరణ గావించి ప్రజలకు సంపూర్ణ సహకారం అందించిన అందే లక్ష్మణ్ రావు, సుమనలిని. ఇట్టి సేవా కార్యక్రమ సమయంలో 72 బూతులెవల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, 60 బూతులెవల్ అధికారి కాల్వ రాజులు కూడా సహకారాన్ని అందించారని తెలుపుతూ, తదనంతరం మంగళవారం రోజున కూడా ఇక్కడనే మ్యాపింగ్ సహకారం కొనసాగుతోందని అందుకు స్థానికులు స్పందించి మా సేవలను సద్వినియోగ పరుచు కొగలరని మనవి చేస్తున్నాము.

# డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు.



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 13** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో నిర్వహించబడుతున్న డాక్టర్,బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభం అయినట్లు కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్, బి. రేణుక తెలిపారు. బిఏ, బీకాం,బిఎస్సి కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు, అలాగే సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఉద్యోగం చేస్తున్నవారు లేదా రెగ్యులర్ విద్యను కొనసాగించలేనివారికి ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇది మంచి అవకాశం అని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ రెండవ ,మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క ట్యూషన్ ఫీజు నిర్ణీత గడువులోపు అనగా తేదీ: 07.08.2026 వరకు చెల్లించుకోగలరు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని కోరారు.

# సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 13 (ప్రజాబలం):** ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణను వేగవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.

సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఫారాల పంపిణీ, స్వీకరణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాల పూరణపై అవగాహన కల్పించాలని సూచించారు.పూర్తయిన ఫారాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందజేయాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలను పూర్తి చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు.అనంతరం కొంపల్లిలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియలను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లతో నేరుగా మాట్లాడి ఫారాల పూరణ విధానంపై అవగాహన కల్పించారు.

# గౌతోజీగూడెం గ్రామంలో విద్యార్థులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

**సొంత డబ్బులతో బస్ పాసులు అందజేసిన ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు**

**ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు వెంకటేష్**

మనోహరాబాద్ (గౌతోజీగూడెం): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజీగూడెం గ్రామంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి బాసటగా నిలుస్తూ గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు గారు గొప్ప నిదర్శనంగా నిలిచారు. గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులకు ఆయన తన సొంత డబ్బుల తో ఉచితంగా బస్ పాసులను స్పాన్సర్ చేశారు. ఈ బస్ పాసుల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది.



?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గారు హాజరై, విద్యార్థులకు బస్ పాసులను అందజేశారు.

?ముఖ్య అతిథుల ప్రసంగం:

?ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ...

?"విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి పెట్టడమే నిజమైన సేవ. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రవాణా ఖర్చుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు గారు తన సొంత నిధులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయం. ప్రజాప్రతినిధులు సమాజం పట్ల ఇలాంటి బాధ్యతను కలిగి ఉండాలి" అని కొనియాడారు.

?మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గారు మాట్లాడుతూ...గౌతోజీగూడెం

గ్రామంలో విద్యార్థుల సమస్యలను గుర్తించి, వారికి తక్షణమే బస్ పాసులు పంపిణీ చేసిన నాగరాజు గారి సేవా నిరతిని అభినందించారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

?ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు గారి మాటల్లో:

?"మా గ్రామ విద్యార్థులు చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడకూడదనేదే నా సంకల్పం. నా వంతు సహాయంగా నా సొంత ఖర్చులతో ఈ బస్ పాసులను అందజేశాను. భవిష్యత్తులోనూ విద్యార్థులకు, గ్రామాభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది."

?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, బీజేపీ బూత్ అధ్యక్షులు ఎర్ర శేఖర్, స్వామి నాయకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు ఉచితంగా బస్ పాసులు అందజేసిన ఉప సర్పంచ్ నాగరాజు గారికి విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి.. రైతుల భూముల్లోకి రావొద్దు

**తుది తీర్పు వచ్చే వరకు నిమ్జ్ అధికారుల జోక్యం నిలిపివేయాలి**

**ఆర్డీవోకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం**

జహీరాబాద్, జూలై 13 ప్రజాబలం ప్రతినిధి: నిమ్జ్ భూసేకరణ అంశంపై తెలంగాణ హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తుది తీర్పు వెలువడే వరకు నిమ్జ్ అధికారులు రైతుల భూముల్లోకి ప్రవేశించి సర్వేలు, కొలతలు, ఇతర చర్యలు చేపట్టరాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి. రాంచందర్ డిమాండ్ చేశారు. సోమవారం జహీరాబాద్ ప్రజా పరిపాలన అధికారికి నిమ్జ్ బాధిత రైతుల తరపున వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రైతులు తమ భూముల్లోని పంటలను కోయడానికి పూర్తి అవకాశం





కల్పించాలని, పంట కోతకు ఎలాంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. అలాగే తుది తీర్పు వెలువడే వరకు రైతుల హక్కులను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. నిమ్జ్ అధికారులు రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, వారి అనుమతి లేకుండా భూముల్లోకి ప్రవేశించి సర్వేలు, కొలతలు చేపట్టడం, రైతులను భయభ్రాంతులకు గురిచేయడం చట్టవిరుద్ధమని ఆరోపించారు. హైకోర్టు ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను నిమ్జ్ పరిధి నుంచి తొలగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పటికే వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

హైకోర్టు తుది తీర్పు వెలువడే వరకు నిమ్జ్ అధికారులు రైతుల భూముల జోలికి రాకుండా బలవంతపు సర్వేలు, కొలతలు, ఇతర చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధిత రైతులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జరా సంఘం మండల అధ్యక్షుడు ఎం. శంకర్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు ఎస్. సుకుమార్, కార్యదర్శి తుల్జారాం, రైతులు తెలుగు అంజన్న, గోపాల్, నారాయణ, కిష్టన్న, యునుస్, సంగన్న, నర్సమ్మ, మానేన్న తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటకోసం మహిళల ఆందోళన

ఆసిఫాబాద్ త్రాగు నీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా ధరంపల్లిలో ఆందోళనకు దిగారు. రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని మహిళల ఆవేదన. ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

# ఈశ్వరమ్మ యాదవ్ కు, యాదవ సమాజానికి శివచరణ్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాల.. బేరి రామచంద్ర యాదవ్

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి శివ చరణ్ రెడ్డిని సస్పెండ్ చేయాలి**



యాదవ సామాజిక వర్గానికి చెందిన ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి యాదవ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. శివ చరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను డిమాండ్ చేశారు. శివ చరణ్ రెడ్డి వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. జరిగిన సంఘటనలపై ఎల్ బీ నగర్ లో ఈశ్వరమ్మ యాదవ్ ను కలిసి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఆమెకు పూర్తి స్థాయిలో తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, నాగర్ కర్నూల్ యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు లాలూ యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు జగదీష్ యాదవ్ ష్ర బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, వావిలాల కృష్ణ యాదవ్, మెదక్ జిల్లా బీసీ నాయకుడు రాజు గౌడ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం కిషన్, ముదిరాజ్ సంఘం రాఘవేందర్, మున్నూరు కాపు సంఘం వెంకటేశ్వర్లు, జాతీయ ముద్దంగుల బాలరాజ్, యాదాద్రి జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బొజ్జ స్వామి, యాదవ్ సంఘం నాయకులు శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సాయిలు, అశోక్, యాదవ, కురుమ సంఘాలు, బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు ప్రకటించారు.



# ఎస్ఐఆర్ నమోదు పూర్తి చేసుకోండి: ఎంజీ రాములు



జహీరాబాద్, జూలై 13 ప్రజాబలం ప్రతినిధి: ఓటు హక్కును కాపాడుకోవాలంటే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్రోల్మెంట్ ఫారాలను వెంటనే పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు ఎంజీ రాములు సూచించారు. మండలంలోని సత్వర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సమయం లేదు మిత్రమా.. వెంటనే మీ ఎస్ఐఆర్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసుకొని మీ ఓటు హక్కును కాపాడుకోండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ కోఆపరేటివ్ చైర్మన్ కె. చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు నర్సిములు, జీపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శి సంగన్న, చెన్నబసవయ్య, బీఎల్ఓలు, బీఎల్ఏలు, వార్డు సభ్యుడు ప్రవీణ్, గ్రామ పెద్దలు మల్లన్న, మానయ్య, తుకారాం, అవినీష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలి.. టిడబ్ల్యూజేఎఫ్





కూకట్పల్లి (ప్రజాబలం ) జులై 13 : వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయ ఓఎస్ కు ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్న జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు ఇస్తే నష్టం లేదని తెలిపారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేయడం మంచిదే కానీ గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఎలాంటి వేతన సౌకర్యం లేని జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు స్థానికంగా ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ కొద్దిమందిగా ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు నాగార్జున,షబ్బీర్, చందు, నాగరాజు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

## 100 కోట్ల క్లబ్ లో మా ఇంటిబంగారం




హైదరాబాద్ జూలై 13టాలీవుడ్ టాప్ హీరోయిన్లలో ఒకరైన సమంత రూత్ ప్రభు ( ప్రధాన పాత్రలో నటించిన తాజా సినిమా 'మా ఇంటి బంగారం'. బాక్స్ ఆఫీస్ బరిలో సరికొత్త చరిత్ర లిఖించింది. తెలుగు చిత్రసీమలో బాక్స్ ఆఫీస్ చరిత్రలో అరుదైన ఘనత సొంతం చేసుకుంది. వంద కోట్ల క్లబ్బులో చేరిందీ సినిమా.సమంతకు ముందు కొంత మంది హీరోయిన్లు ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు చేశారు. విజయాలు సాధించారు. అయితే... అవేవీ వంద కోట్ల క్లబ్బులో చేరలేదు. వంద కోట్లు కలెక్ట్ చేసిన మొదటి ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాగా 'మా ఇంటి బంగారం' రికార్డు క్రియేట్ చేసింది. థియేటర్లలో విడుదలైన 24వ రోజున 100 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్లను ఈ సినిమా సాధించడం విశేషం.2026లో విడుదలైన సినిమాల్లో, ఆమాటకు వస్తే ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాల్లో అతి పెద్ద కమర్షియల్ సక్సెస్‌లలో 'మా ఇంటి బంగారం' ఒకటి అని చెప్పవచ్చు. ఇండియాలో హయ్యస్ట్ కలెక్షన్స్ సాధించిన సోలో ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాల్లో ఆరో స్థానాన్ని దక్కించుకుంది. బడ్జెట్ కంటే 300 శాతం పైగా రికవరీ సాధించింది. ఈ చిత్రానికి ఓవర్సీస్ నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాల్లో 2.5 మిలియన్స్ డాలర్స్ కలెక్షన్లతో అత్యధిక ఓవర్సీస్ కలెక్షన్స్ సాధించిన ఫిమేల్ ఫిల్మ్‌గానూ నిలిచింది."ఇది (వంద కోట్ల వసూళ్ళు) మాకు కేవలం ఓ సంఖ్య మాత్రమే కాదు... 'మా ఇంటి బంగారం'తో మహిళా ప్రాధాన్య కథలతో నడిచే సినిమాలను స్వీకరించేందుకు మన ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నారని మరోసారి నిరూపితం అయ్యింది" అని సమంత అన్నారు. "నేను తెలుగు సినిమా చేశాను (తెలుగు వ్యక్తి అయినప్పటికీ ముందు హిందీ సినిమాలు చేశారు). మా సినిమాకు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ చూసి ఆనందంగా ఉంది. ఆడియన్స్ అందరికీ థాంక్స్" అని 'మా ఇంటి బంగారం' క్రియేటర్, ప్రొడ్యూసర్ రాజ్ నిడిమోరు చెప్పారు.రాజ్ కె నిడిమోరు కథ, స్క్రీన్ ప్లే అందించిన 'మా ఇంటి బంగారం' చిత్రానికి బీవీ నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. రాజ్, సమంత, హిమాంక్ రెడ్డి దువ్వూరు సంయుక్తంగా నిర్మించారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై తెరకెక్కిన చిత్రమిది. జూన్ 19న తెలుగు, తమిళ భాషల్లో విడుదలైంది. తమిళంలో 'ఎంగళ్ తంగం' పేరుతో విడుదలైన ఈ సినిమాలో గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీముఖి, శ్రీనివాస్ గవిరెడ్డి, శ్రీలక్ష్మి తదితరులు ప్రధాన తారాగణం.


## రణబాలి" చిత్రాన్ని చూసేందుకు వెయిట్ చేస్తున్నా - రశ్మిక మందన్న



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ రిలీజ్ కు అన్ని సన్నాహాలు శరవేగంగా జరుగుతున్నాయి.

ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉందీ మూవీ. తాజాగా ఈ సినిమా సెట్స్ నుంచి ఓ ఇంట్రెస్టింగ్ స్టిల్ షేర్ చేశారు హీరోయిన్ రశ్మిక మందన్న. "రణబాలి" సినిమాలో విజయ్ నటిస్తున్న ఇంటెన్స్ సీన్ స్టిల్ తో ఆమె చేసిన ఇన్ స్టా పోస్ట్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ ఇన్ స్టా పోస్ట్ లో రశ్మిక స్పందిస్తూ - ఈ స్టిల్ ఇప్పుడే మీతో షేర్ చేసుకోవచ్చో లేదో తెలియదు. గతంలో ఎన్నోసార్లు చెప్పినట్లు ఈ పోస్ట్ ను కూడా తొలగించమని వారు నన్ను అడగరని భావిస్తున్నా. కానీ రణబాలి టీమ్ మాత్రం ఒక అద్భుతాన్ని క్రియేట్ చేస్తున్నారు. ఆ ప్రపంచాన్ని తెరపై చూసేందుకు ఆత్రుతగా వేచి చూస్తున్నా. అని అన్నారు. రణబాలి చిత్రంలో రశ్మిక జయమ్మ అనే పాత్రలో రణబాలికి జోడీగా కనిపించబోతున్నారు.

నటీనటులు - విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com